


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 07-07-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 283 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### రైల్వే జోన్ సాధనకై

## నేను పోరాడుతా

- జగన్, మురళీ ! నాతో వస్తారా?
- టీడీపీకి పవన్ దిమ్మతిరిగే సవాల్
- రాష్ట్రంలో భూదోపిడీలకు అంతులేదు
- ఉత్తరాంధ్రలో పరిశ్రమలు లేవు, యువతకు నిరుద్యోగం
- బాబు పాలనపై పవన్ సవాల్



విశాఖపట్నం: ఉత్తరాంధ్రలో పర్యటిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖ రైల్వే జోన్‌పై మాట్లాడటం లేదన్న టిడిపి నేతలకు జనసేనాని గట్టి సవాల్ విసిరారు. ఆయన తగరపు వలసలో జనసేన పోరాట యాత్రలో పాల్గొని, మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

విశాఖ రైల్వే జోన్ కోసం తాను పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటిం చారు. కానీ చంద్రబాబు, జగన్‌లు తనతో కలిసి ఉమ్మడి పోరాటానికి సిద్ధంగా ఉన్నారా, తనతో కలిసి పోరాటం చేయగలరా అని ప్రశ్నిం చారు. ఇప్పటికే ఆరుగురు వైసీపీ ఎంపీలు రాజీనామా చేశారని, మిగతా టీడీపీ ఎంపీలు కూడా రాజీనామా చేయాలని, అప్పుడు మీతో పాటు నేనూ వస్తానని, రైల్ రోకో చేద్దామని పిలుపునిచ్చారు.

మురళీ మోహన్, అవంతిలకు హేళనగా ఉందా? టీడీపీ ఎంపీలు అవంతి శ్రీనివాస్, మురళీ మోహన్‌లకు రైల్వే జోన్, ప్రత్యేక హోదా అంటే హేళన అయిపోయిందని పవన్ కళ్యాణ్ ఏకిపారేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూదోపిడీలే అన్నారు. జ్యూట్ మిల్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తారని గంటా శ్రీనివాసరావును గెలిపించారని, కానీ పరిష్కారం కాలేదన్నారు. కాలుష్యంతో 24 జాతుల మత్స్య సంపద నాశనం అవుతోందన్నారు. ఆవేశంగా పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ నేతల భూదోపిడీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడ్డుకోలేకపోతున్నారని పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. తగరపువలస జనసేన పోరాట యాత్రలో పవన్ ఆవేశంగా మాట్లాడారు. ఉత్తరాంధ్ర చాలా వెనుకబడిందని తరువాయి 2లో..

### విభజన హామీలపై

## సుప్రీం కోర్టును ఆశ్రయించాలి



### ప్రత్యేక హొదా, విభజన హామీలపై న్యాయపోరాటం చేయాలి

### ఏపీ కేబినెట్‌లో పలు నిర్ణయాలు

అమరావతి: విభజన హామీల అమలుపై సుప్రీం కోర్టును ఆశ్రయించాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా విభజన హామీలపై ఇటీవల సుప్రీం కోర్టులో కేంద్రం దాఖలు చేసిన అఫిడవిట్‌పై సుదీర్ఘంగా చర్చించారు. ప్రత్యేక హోదా, విభజన హామీలపై న్యాయపోరాటం చేసేందుకు మంత్రివర్గం నిర్ణయించారు. విభజన హామీల అమలుపై సుప్రీంను ఆశ్రయించాలని, ఇందుకోసం సొంతంగా ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

**ఇతర నిర్ణయాలు..**

గృహ నిర్మాణశాఖకు రూ.1,480కోట్ల అదనపు బడ్జెట్ కేటాయింపు

ఆక్రమణకు గురై అభ్యంతరాల్లేని ప్రభుత్వ భూముల్లో చేపట్టిన నిర్మాణాల క్రమబద్ధీకరణ

విశాఖలో ప్రపంచస్థాయి క్రీడానగరం కోసం భూసమీకరణకు అనుమతి

అరకులో తితిదే ఆలయం ఏర్పాటుకు 10 ఎకరాలు కేటాయిస్తూ ఆమోదం.

**'ముందస్తు'కు సిద్ధమే**

ముందస్తు ఎన్నికలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్‌కి ముందస్తు ఎన్నికలు వస్తే సిద్ధమేనన్న ఆయన, అసెంబ్లీకి మాత్రం షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేశారు. గుంటూరు తరువాయి 2లో..

## వారం రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్

### అర్థిక శాఖ నుండి కొన్ని అనుమతులు రావాలి

### ఏపీ మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



అమరావతి: వారం రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు. జులై 6న నోటిఫికేషన్ జారీ చేస్తామని గతంలోనే చెప్పాన్నారు. రెండు అంశాల కారణంగా నోటిఫికేషన్‌ను విడుదల చేయలేక పోతున్నామన్నారు. ఆర్థిక శాఖ నుంచి ఇంకా అనుమతి రాలేదని అన్నారు. ఎన్‌సీటీఈ ఆదేశాలపై స్పష్టత తీసుకోవాలన్నారు. టెట్, టెట్ కమ్ టీఆర్టీ నిర్వహించడంపై పరిశీలన చేస్తున్నామని అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబుతో మాట్లాడి వారం రోజుల్లో విడుదల చేస్తామని మంత్రి తెలిపారు.

మరోపక్క ముఖ్యమంత్రికి తనకు మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని స్పష్టం చేశారు. శుక్రవారం ఎస్.ఎస్.సి అడ్వాన్స్ సప్లిమెంటరీ తరువాయి 2లో..

### మెక్సికోలో

## భారీ అగ్నిప్రమాదం

- బాణసంచా కర్మాగారాల్లో పేలుళ్లు
- 24 మంది మృతి
- 49 మందికి తీవ్ర గాయాలు
- పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సహా పలువురు
- కొనసాగుతున్న సహాయ బృందం చర్యలు



వార్త 2వ పేజీలో..



## కేంద్రం హామీల అమలుకు సిద్ధంగా ఉంది

తిరుపతి: రాష్ట్రంలో రైతులు కష్టానికి తగిన ప్రతిఫలం అందక ఏడుస్తుంటే ప్రభుత్వం ఆనంద ఆదివారాలు నిర్వహించడం ఎంత వరకు సమంజసం అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. రాష్ట్రస్థాయి విస్తృత పర్యటనలో భాగంగా తిరుపతిలో శుక్రవారం పర్యటించారు. తిరుచానూరు మార్కెట్ యార్డులో మామిడి రైతులను కలిసి మాట్లాడారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తరువాయి 2లో..





### గ్రామాల్లో ఘన వ్యర్థాలనిర్వహణకు

## అద్దె స్థలాలు

### జిల్లా కలెక్టర్ విజ్ఞప్తికి స్పందించిన మంత్రి గంటా

### తక్షణమే తగు ఉత్తర్వులకై ఆదేశాలు జారీ చేయండి

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫ్లాగ్‌షిప్ అమలు: సీఎం





విశాఖపట్నం: జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ చేసిన విజ్ఞప్తికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. గ్రామాల్లో ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రైవేటు స్థలాలను అద్దెపై తీసుకునేందుకు అనుమతించారు. అందుకు తగ్గట్టుగా ఉత్తర్వులు జారీచేయాలని ప్రభుత్వ కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డిని ముఖ్యమంత్రి తరువాయి 2లో..



# ప్రతీ విద్యార్థి ఆదర్శవంతమైన పౌరుడు కావాలి

## జిల్లా కలెక్టర్ డా.ఎం. హరిజవహర్‌లాల్

విజయనగరం : జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు పరేడ్ గ్రౌండులో శుక్రవారం నిర్వహించిన 'స్టూడెంట్ పోలీసు క్యాడెట్' కార్యక్రమం నిర్వహించి, విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే భోదనోపకరణాలను అందజేసారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు డా.ఎం. హరి జవహర్‌లాల్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ చదువుల పట్ల ప్రతీ విద్యార్థి ఎంతో క్రమశిక్షణ, అంకిత భావం, మాతృదేశం పట్ల దేశభక్తి, మానవత్వ విలువలు కలిగి ఒక ఆదర్శవంతమైన దేశ పౌరుడుగా ఉండాలన్నారు. డా.బిఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి ఎంతోమంది మహనీయులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించి, దేశ అత్యున్నత స్థానానికి ఎదిగారన్నారు. అటువంటి, మహనీయులనుఆదర్శంగా ప్రతి విద్యార్థి తీసుకొని, ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ జి.పాలరాజు ఆధ్వర్యంలోని పోలీసుశాఖ విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందన్నారు. తాను, ఎస్పీగారు వేదిక మీద ఉన్న మిగిలిన అధికారులంతా కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకొని, నేడు ఈ స్థానానికి చేరుకున్నామన్నారు. ప్రభు త్వం విద్యార్థుల భవిష్యత్తుకు మంచి అవకాశాలు కల్పిస్తున్నప్పటికీ, అవగాహన లేకపోవడం వలన వారు విద్యను మధ్యలోనే విడిచిపెట్టేయడం చాలా దురదృష్ట కరమన్నారు. విద్య పట్ల అవగాహన, విద్యార్థులకు లక్షాన్ని నిర్ధేశించేందుకుగాను, ఇటీవల తాను 'కలెక్టరుతో కాసేపు...' అనే కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులతో మమేకమయ్యానన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను కలెక్టరు నివాసానికి ఆహ్వానించడం జరిగిందన్నారు. కలెక్టరు నివాసాన్ని విద్యార్థులు



సుమారు 3 గంటలు తన స్వంత ఇంటిలాగ వినియోగించుకొని, జిల్లా కలెక్టరు హెూదాలో ఉన్న వ్యక్తి అనుభవిస్తున్న అన్ని వసతులు గురించి తెలుసుకొని, ఎంతో స్ఫూర్తిని పొందారన్నారు. తాను విద్యార్థులతో మమేకమైన సమయంలో విద్యార్థులలో కాకీ యూనిఫారం పట్ల ఉన్న మక్కువ తనకు అర్థమైందన్నారు.

ప్రతీ విద్యార్థి పోలీసు యూనిఫారంలో ఉన్న ఔన్నత్యాన్ని గుర్తించాలని, పోలీసులలాగే క్రమశిక్షణ, అంకిత భావం, కష్టపడేతత్వాన్ని ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని, కర్తవ్య నిర్వహణకు, లక్ష్య సాధనకు పోలీసులు మారుపేరన్న విషయాన్ని గుర్తించాలన్నారు. జిల్లా ఎస్పీ జి. పాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువులో వెనుకుబాటులో ఉన్నట్లుగా తాను బాధ్యతలు స్వీకరించే సమయంలోనే గుర్తించానన్నారు.

# పెంపుడు కుక్కలకు ఉచిత ఏంటిరేబిస్ టీకాలు

నర్సీపట్నం : నర్సీపట్నం ఏరియా వెటర్నరీ హాస్పటల్ ఆరణలో ప్రపంచ జూనోసిస్‌డే సందర్భంగా నర్సీపట్నం మున్సిపాలిటీ వారి సహకారంతో పెంపుడు కుక్కలకు ఉచిత ఏంటి రేబిస్ టీకాలు వేసే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 200 పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అలాగే కుక్కలకు ఏరికపాము మందులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ చింత కాయల సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ ప్రతీ ఏటా జునోసిస్‌డే సందర్భంగా టీకాలు తప్పని సరిగా వేయించాలన్నారు. అలాగే జునోసిస్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. డాక్టర్ సిహెచ్.గణేష్ మాట్లాడుతూ జునోసిస్ వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. పశువుల నుండి మనుషులకు సోకే వ్యాధులు ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్, రేబిస్, మెదడువాపు, టిబి వంటి వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, పశువైద్య అధికారి బి.అశ్విని, డాక్టర్ అనూష, హౌసింగ్ బోర్డు డైరెక్టర్ రుత్తల చినరమణ పాల్గనగా వి.శ్రీకాంత్, యుకె.ప్రశాంత్‌కుమార్, ఇంటాస్ కంపెనీ శివ, డ్రూల్స్ కంపెనీ శేఖర్ తమ సహకారాన్ని అందజేశారు. సిబ్బంది కె.స్వర్ణలత, ఎంపిడిఇఎ హరికుమార్, శ్రీనివాస్, వైద్య సేవలు అందజేశారు.



టీకాలు వేస్తున్న దృశ్యం

## జిల్లా కలెక్టర్‌కు స్పెషల్ గ్రేడ్ పదోన్నతి

విజయనగరం: జిల్లా కలెక్టర్ డా. ఎం.హరిజవహర్‌లాల్‌కు పదోన్నతిపై సెలక్షన్ గ్రేడ్ స్కూల్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2005 ఐ.ఎ.ఎస్. బేచ్‌కి చెందిన వారికి జి.ఓఆర్.టి.నెంబరు 1465 తేదీ 4.7.2018 ద్వారా ఐ.ఎ.ఎస్ కేడర్‌లో పదోన్నతి కల్పిస్తూ సెలక్షన్ గ్రేడ్ స్కేలో నియమించారు. ఈ నియామకం జనవరి 1వ తేదీ నుండి వర్తిస్తుంది. జిల్లా కలెక్టర్‌తో పాటు టి.బాబురావునాయుడు ఐ.ఎ.ఎస్, ఎం.రామారావు ఐ.ఎ.ఎస్, కె.శారదాదేవి ఐ.ఎ.ఎస్‌లకు ఈ స్కేల్ మంజూరు అయింది.

# వచ్చే ఆరు నెలల్లో విస్తృతంగా అభివృద్ధి పథకాల అమలు

## : ముఖ్యమంత్రి ఆదేశం



విజయనగరం: వచ్చే ఆరు నెలల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలని, ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్సు ద్వారా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం అమరావతి నుండి ఆయన అధికారులతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. జిల్లాలో ప్రజా అవసరాలు గుర్తించి అధికారులు పరిష్కరించే విధంగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. శాఖలు వారీ ప్రణాళికలు, నెలవారీ టార్గెట్లు,ద్వారా లక్ష్యాలు అధిగమించాలని ఆదేశించారు. ప్రతి సోమ, మంగళ, బుధవారాల్లో నిర్ధేశించిన శాఖల ప్రగతి సమీక్షించడం జరుగుతుందని, 15 రోజులకు ఒకసారి వీడియో కాన్ఫరెన్సు ఉంటుందని తెలిపారు. 2018 డిసెంబర్ నాటికి నూరుశాతం ఒడిఎఫ్ సాధించాలని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కన్వర్‌జెన్సితో చేపట్టే వివిధ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. భూగర్భ జలాలు పెంచేందుకు చ్యలు చేపట్టాలని తెలిపారు. వచ్చే ఆరునెలల కాలంలో 80 శాతం సంతృపిత చెందే విధంగా పనిచేయాలని అన్నారు. గ్రామదర్శిని, గ్రామ వికాసం కార్యక్రమా ద్వారా వివిధ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి మార్గాలు కనుగోవాలని, కుటుంబ, సమాజ వికాసం, జరగా లన్నారు. అన్ని ఎస్టీ, ఎస్సీ గ్రామాలకుమంచినీరు అందించాలని భూములకు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఇ-ఆఫీస్ లోనే ఆఫీస్ ఫైల్‌స నిర్వహించాలని సూచించారు. గ్రామీణ వ్యవసాయ టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. చంద్రన్న పెళ్ళికానుక, చంద్రన్న భీమా, బాల సంజీవిని కార్యక్రమాలు విస్తృతంగా జరగాలని, ప్రభుత్వ పథకాలు సాధికారిక మిత్ర ద్వారా ప్రజల్లో కి తీసుకెళ్ళాలన్నారు. మహిళా సంఘాలు బలోపేతం చేయడానికి, నూతనంగా సి.ఆర్.పి లను నియమించి వారి ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతందని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాకల మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్లుఅధికారులు, జిల్లానుండి డా.ఎం.హరిజవహర్‌లాల్, జె.సి.వెంకరమణారెడ్డి, జె.సి.-2 సీతారామారావు, డిఆర్‌ఓ వెంకటరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ పద్ధతిపై డాక్టర్ కావలెను

విజయనగరం : జిల్లాలో 24 గంటల షెడ్యూల్డ్ ఏరియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాచిపెంట, మరియు శంబరలలో అదనపు వైద్యాధికారులుగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేయడానికి ఎమ్.బి.బి.ఎస్ ఉత్తీర్ణతతోపాటు, మెడికల్ కౌన్సిల్, ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం వారి రిజిస్ట్రేషన్ కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 11వ తేదీ సాయంత్రంలోగా దరఖాస్తులు నఖలు కాపీలతో చేసుకోవాలని జిల్లా వైద్య అధికారి తెలిపారు.

# పార్ట్‌టైం లెక్చరర్లు కావలెను

విజయనగరం : సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో పార్ట్‌టైం లెక్చరర్లు కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. లెక్కలు, ఆంగ్లం,కెమిస్ట్రీ, సివిక్స్, బోటనీ బోధించడానికి అర్హతగల అభ్యర్థులు దరఖాస్తుచేసుకోవచ్చు. చీపురుపల్లి, కొప్పెర్ల, సాలూరు. నెల్లిమర్ల, వియ్యన్నపేట, వేపాడ, గరుగుబిల్లి , కొమరాడ కళాశాలల్లో ఖాళీలున్నాయని జూనియర్ లెక్చరర్లుగా నియామకానికి ఈనెల 7వ తేదీన డెమో ఇంటర్వ్యూ కొప్పెర్ల బాలయోగి కళాశాలలో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సంక్షేమ శాఖ ఒక ప్రకటనలో కోరింది.

# రైతు బజారు కూల్చివేత దారుణం

## లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ



రైతుబజారులో భీశెట్టి బాబ్జీ

విజయనగరం: నిత్యం రద్దీగా ఉండే ఆర్ అండ్ బి సమీపానగల రైతుబజారును పడగొట్టి వేలాది వినియోగదారులను ఇబ్బంది పడుతున్న విజయనగరం మున్సిపాలిటీ తుగ్లక్ పరిపాలన వినియోగదారులకు సమాధానం చెప్పాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బీబ్జీ డిమాండ్ చేశారు. శుక్రవారం రైతుబజారును పడగొడుతున్న సమయంలో ఆయన అక్కడ రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. రైతులకు, వినియోగదారులకు నష్టం కల్గించమని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారని వారి మాటలను కూడా మున్సిపల్ అధికారులు లెక్కచేయటం లేదని అన్నారు. చిన్నపాటి మార్పులు మాత్రమే చేస్తామని చెప్పి బజారు ప్రహారీ గోడ కూల్చారని,ఎవరికీ నష్టం కల్గించమని ఇటు వినియోగదారులను, అటు రైతులను ఇబ్బంది పెడతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రైతలు లేని సమయంలో పోలీసుల సహకారంతో కూల్చివేత ప్రారంభించారని తెలిపారు. రైతుల వ్యాపార సామాగ్రి అంతా నష్టపోయారని దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

# ధనలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు



విజయనగరం : ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ ధలక్ష్మీదేవికి స్నపనము, పంచామృతాబిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు,నీరజ, సతీష్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# మెక్సికోలో భారీ అగ్నిప్రమాదం

మెక్సికో: మెక్సికోలోని తుల్‌పెటిక్ ప్రాంతంలో బాణసంచా కర్మాగారాల్లో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ ప్రమాదంలో సుమారు 24 మంది మృతి చెందారు. 49 మంది తీవ్రంగా గాయపడ్డారు. కర్మాగారంలో శుక్రవారం ఉదయం 9:30 గంటలకు మొదటి పేలుడు సంభవించింది. వెంటనే దట్టమైన పొగ ఆ ప్రాంతాన్నంతా కప్పేసింది. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు చేపడుతుండగా పక్కనే ఉన్న మరో తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. సహాయక చర్యల్లో పాల్గొన్న నలుగురు అగ్నిమాపక సిబ్బంది, అయిదుగురు పోలీసులు సహా మొత్తం 24మంది మృత్యువాత పడ్డారు. ఈ వరుస పేలుళ్లలో మరో 49 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయాన్ని మెక్సికోకి చెందిన రెడ్ క్రాస్ సంస్థ తన ట్విట్టర్ ఖాతా ద్వారా తెలిపింది. సంఘటన తెలిసిన అనంతరం పాఠశాల నుంచి వచ్చిన ఓ బాలుడు(14) ఆ కర్మాగారంలో పనిచేస్తున్న తన తండ్రి గురించిన సమాచారాన్ని పోలీసులను అడిగిన తీరు అక్కడ ఉన్నవారిని కంటతడి పెట్టేలా చేసింది. కొన్ని గంటల వ్యవధిలో బాలుడి తండ్రి ఒస్వాల్డో అర్బన్(43) సంఘటనా స్థలంలో తీవ్రగాయాలతో కనిపించాడు. నేను దుకాణంలో పని చేస్తుండగా ఒక్కసారిగా పేలుడు శబ్దం వినిపించింది. వెంటనే పొగ కమ్మేసింది. మొత్తానికి ప్రమాదం నుంచి బయటపడ్డాను అని అర్బన్ అక్కడున్న పోలీసులకు తెలిపాడు.

మొదటి పేజీ తరువాయి

# విభజన హామీలపై సుప్రీం కోర్టును అశ్రయించాలి

జిల్లా టీడీపీ నేతలతో సమావేశమైన చంద్రబాబు ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచనలో కేంద్రం ఉందన్న సీఎం, ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలంటూ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్రం జమిలి ఎన్నికలపై ఆలోచనలు చేస్తోందని.. కానీ అసెంబ్లీకి మాత్రం ముందస్తు ఎన్నికలకు వెళ్లే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. ఒకవేళ కేంద్రం అడిగితే షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలకు వెళ్తామని స్పష్టం చేయనున్నట్లు తెలిపారు. రాజ్యాంగపరంగా ఇబ్బందులుంటే ఎదుర్కొందామని, అవసరమైతే న్యాయ నిపుణులతో మాట్లాడదామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంత్రివర్గ విస్తరణపై కూడా చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్‌లోకి ముస్లిం మైనారిటీని తీసుకోవడంపై ముఖ్యనేతలతో చర్చించిన ఆయన.. మొదట్నుంచీ టీడీపీలో ఉన్న వ్యక్తికే అవకాశమివ్వనున్నట్లు చెప్పినట్లు తెలుస్తోంది. వైసీపీ నుంచి వచ్చిన ముస్లిం నేతలను కేబినెట్‌లోకి తీసుకుంటే చిక్కులొస్తాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ముస్లిం మైనారిటీల సభ కంటే ముందే కేబినెట్ విస్తరణ చేపట్టనున్నట్లు తెలిపారు.

# గ్రామాల్లో ఘన వ్యర్థాల నిర్వహణకు అద్దె స్థలాలు

ఆదేశించారు. శుక్రవారం ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు ప్రభుత్వ ప్రాధాన్యతా అమలు తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, విద్య, వైద్య, ఆరోగ్యం, గ్రామ దర్శిని, బాల సంజీవని, గ్రామాల అభివృద్ధి ప్రణాళికలపై సీఎం సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో ఘవ వ్యర్థాల నిర్వహణకు తగిన ప్రభుత్వ షెడ్‌లు లేవని అన్నారు. ఇందుకొరకు అవసరం మేరకు ప్రైవేట్ స్థలాలను అద్దెపై తీసుకోవాలన్నారు.

### సంపూర్ణ బహిరంగ మల విసర్జన రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

ఈ ఏడాది చివరికల్లా సంపూర్ణ బహిరంగ మల విసర్జన రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అనంతరం ఓడిఎఫ్ ప్లస్ అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్లకు ఆయన సూచించారు. ఓడిఎఫ్ ప్లస్‌లో సంపూర్ణ పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, భూగర్భ మురుగు నీరు, వరద నీరు డ్రైన్లు, పక్కా సీసీ రోడ్లు నిర్మాణానికి తగు చర్యలు చేపట్టాలన్నారు. అందుకు అవసరమైన మానవ వనరులు, వస్తు సామగ్రిని సమకూర్చుకోవాలన్నారు. ప్రతీ ఇంటికీ ఇంకుడు గుంట, కుళాయి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ ఏడాది చివరికల్లా ఎల్‌ఇడి వీధి దీపాలు పూర్తి చేయాలని ఆదేశించారు. సకల వైద్య సదుపాయాలు కల్పించి త్వరలోనే టెలీమెడిసిన్ ద్వారా వైద్య సేవలు విస్తరించాలని ఆదేశించారు. తల్లీ, బిడ్డ మరణాలు, డెంగ్యూ జ్వరాలు, మలేరియా కేసులను పూర్తి చేయాలని వీలయినన్ని తగ్గించే ఏర్పాట్లు చూడాలని ముఖ్యమంత్రి సూచించారు.

జాయింట్ కలెక్టర్ జి. సృజన, జాయింట్ కలెక్టర్-2 ఎ, శిరి, ట్రైనీ కలెక్టర్ దినేష్ కుమార్, డిఆర్‌డిఎ పిడి సత్యసాయి శ్రీనివాస్, యుసిడి, పిడి శ్రీనివాసన్, జిల్లా పంచాయితీ అధికారి కృష్ణకుమారి, ముఖ్య ప్రణాళికాధికారి రామశాస్త్రి తదితరులతో అనిన శాఖల అధికారులు, సాధికార మిత్రలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వారం రోజుల్లో డీఎస్సీ నోటిఫికేషన్

పరీక్ష ఫలితాలను గంటా సచివాలయంలో విడుదల చేశారు. మొత్తం 35,140 మంది పరీక్షకు హాజరు కాగా, 18,424 ఉత్తీర్ణత సాధించారు. 16,707 మంది బాలికలు పరీక్షకు హాజరవగా 8745 మంది పాసయ్యారు. గత సంవత్సరం కంటే 18 శాతం తక్కువగా ఫలితాలు వచ్చాయిని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించాం


# రైల్వే జోన్ సాధనకై నేను పోరాడుతా

అన్నారు. ఈ రోజు వరకు ఉత్తరాంధ్రలో పరిశ్రమలు లేవన్నారు. యువతకు ఉద్యోగాలు రాలేదన్నారు.

మోడీని ఢీకొట్టింది నేనే డ్రెడ్జింగ్ కార్పోరేషన్ (డీసీఐ)పై చంద్రబాబు స్పందించలేదని, మొదట పోరాడింది జనసేననే అన్నారు. తాను రంగంలోకి దిగాకే చంద్రబాబు స్పందించారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, కేంద్ర ప్రభుత్వాన్ని మొట్టమొదటిసారి ఢీకొట్టింది పవన్ కళ్యాణే అన్నారు. అలాంటి తనకు బీజేపీతో లంకె పెట్టడం విడ్డూరమన్నారు. మోడీ అంటే బాబుకు భయం ప్రత్యేక హోదా నుంచి డీసీఐ వరకు కేంద్రానికి వ్యతిరేకంగా మాట్లాడింది జనసేన అన్నారు. ప్రధాని మోడీ అంటే చంద్రబాబుకే భయమని నిప్పులు చెరిగారు. కానీ నేను మోడీపై ధైర్యంగా మాట్లాడగలిగానని గుర్తు చేశారు. ఏపీ ప్రయోజనాలపై రాజకీయాలు పక్కన పెట్టి పోరాడేందుకు తాను సిద్ధమని, ఇతర పార్టీలు సిద్ధమా అని జనసేన నిలదీస్తోంది.

### 'జ్యూట్' సమస్య పరిష్కరిస్తా

శుక్రవారం చిట్టివలస ప్రాంతంలో ప్రజా పోరాటయాత్ర సందర్భంగా పర్యటించిన పవన్ కళ్యాణ్ జ్యూట్ మిల్ కర్మాగారాన్ని సందర్శించారు అనంతరం జరిగిన సమావేశంలో అపరిష్కారముగా ఉన్న జ్యూట్ మిల్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని జనసేన అద్యక్షులు పవన్ కళ్యాణ్ మిల్లు కార్మికులకు హామీ ఇచ్చారు. కార్మిక సంఘాల నాయకులు అల్లు బాబురావు, ఆర్.ఎస్.ఎన్. మూర్తి,మాట్లాడుతూ 2009 లో లాకౌట్ చేసిన మిల్లు లో పనిచేసిన సుమారు ఆరువేలు మంది



కార్మికులు రోడ్ న పడ్డారని వారు వుంటున్న ఇల్లు పడిపోయే స్థితిలో వున్నాయని అలాగే మిల్లు స్థితిగతులను వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కార్మికులతో మాట్లాడుతూ సమస్య ఇంత వరకు తనకు తెలియదని తప్పకుండా మిల్లు తెరిపించడం, లేదా యజమాన్యంనుండి రావలసిన బకాయిలు త్వరగా పరిష్కారం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అంబేద్కర్ కూడలి లో నిర్వహించిన రోడ్ షో లో మాట్లాడుతు ప్రజలకు మేలు చేస్తుందని తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇస్తే ఈ నాలుగు సంవత్సరాలలో టిడిపి నాయకులు రాష్ట్రంలో ఉన్న ప్రజా సమస్యలను పట్టించుకోకుండా భూ దందాలు, కుంభకోణాలతో లబ్ది పొందుతున్నారు. విశాఖ రైల్వే జోన్ విషయంలో చిత్తశుద్ధి వుంటే చంద్రబాబు, జగన్ మోహన్ రెడ్డి కలసివస్తే వారితో కలిసి పోరాటం చేయటానికి నేను సిద్దంగా వున్నానని తెలిపారు. అలాగే ఉత్తరాంధ్ర తీరప్రాంతంలో నున్న పరిశ్రమల కాలుష్యం వలన మత్స్యకారుల జీవనోపాధి కోల్పోతున్నారని, అలాగే సుమారు 10 సంవత్సరాల నుండి 6000 మంది జ్యూట్ మిల్లు కార్మికులు రోడ్డున పడితే వారి సమస్యలు పరిష్కరించ కుండా కాలయాపన చేస్తున్నారని. ఈ సమస్య పై స్థానిక శాసనసభ్యులు డ్రామాలాడుతున్నారని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కాథరిన్ విద్యా సంస్థల అధినేత ఆలివర్ రాయి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

### రేరా చట్టం అమలు చేయాలి

తగరపువలస ప్రాంతం సబ్బివానిపేట రోడ్డులో అపార్టుమెంటులకు సరైన రోడ్‌లు కాలువులు లేవని, బిల్డర్‌లు మోసాలకు అడ్డు కట్ట పడాలంటే రేరా చట్టం అమలు లోనికి రావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు చొరవ తీసుకోవాలని తగరపువలస ప్రాంత అపార్టుమెంటు ప్లాట్ యజమానుల సంఘం అద్యక్షులు బి.వి.నాయుడు డిమాండ్ చేశారు.బైపాస్ రోడ్ బాసర కాలేజీ పరిసర ప్రాంతాలలో అపార్టుమెంటులకు వర్షాలు వస్తే చెరువులా మారి పోతోందని సరైన చర్యలు చేపట్ట లేదని చెప్పారు.బిల్డేర్స్ నాణ్యత ప్రమాణాలు పాటించి కుండా కనీస వసతులు రోడ్డు డైనేజ్‌లు వీధి దీపాలు లేకుండా అపార్టుమెంటులు నిర్మిస్తుంటే జి,వి.ఎం.సి. అధికారులు అసలు పట్టించుకోవడం లేదని అన్నారు ఈ కార్యక్రమంలో వి.బాలాజీ, గణపతి రావు ,ఎస్.కె. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం హామీల అమలుకు సిద్ధంగా ఉంది

కడప ఉక్కు పరిశ్రమ సహా హామీలన్నింటిని నేరవేర్చటానికి కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రం అందుకు సంబంధించిన సమాచారాన్ని అందిచకుండా తాత్సారం చేస్తోందని ఆరోపించారు. సహకార రంగాన్ని నిర్వీర్యం చేసి కార్మికులు రోడ్డున పడేలా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్రాన్ని నిందిస్తూ నయవంచన దీక్షలు పెట్టడమేమిటని మండిపడ్డారు. కేంద్రం అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం అవినీతి కార్యకలాపాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో 175 అసెంబ్లీ, 25 స్థానాలకు పోటీ చేస్తామని కన్నా ప్రకటించారు.

## టిడిపి సీనియర్ నాయకుడు మొకర నారాయణరావు వర్థంతి



భీమునిపట్నం: భీమిలి సినియర్ నాయుకులు మొకర నారాయణరావు వర్థంతి కార్యక్రమం భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక జూనియర్ కళాశాల వద్ద ఉన్న మొకర నారాయణరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొకర నారాయణ రావు ఎన్నో ఉన్నత పదవులు చేపెట్టారని, అలాగే పార్టీకీ ఎన్నో సేవలు చేసారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మాజీ చైర్ పర్సన్ గాడు చిన్ని కుమారి లక్ష్మి మాట్లాడుతూ ఆయన భీమునిపట్నం పురపాలకసంఘంలో మూడు సార్లు వైస్ చైర్మెన్‌గా పనిచేశారు. ఇందులో కార్యదర్శి గొలగాని నరేంద్ర, తెలుగు యువత అధ్యక్షులు కనకల అప్పలనాయుడు, బి.సి సెల్ అధ్యక్షులు సంకురుబోతు జోగారావు, ఉపాధ్యక్షులు పి.యోగి, గిడుతూరి శ్రీనివాసరావు, జి.పోలిరాజు, కె.అప్పన్న ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షులు కె.ఎస్. ఆర్ కృష్ణారావు, ఎస్. సూర్యనారాయణ, చురకల రమణ, అప్పికొండ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖర్జీకి నివాళి




విశాఖపట్నం: శనివారం బీజేపీ నగర కార్యాలయంలో జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు నిర్వహించారు. నగర అధ్యక్షుడు ఎం నాగేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జనపరెడ్డి పృథ్వీరాజ్ హాజరైనారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రముఖ జాతీయవాదిగా పేరుపొందిన శ్యామప్రసాద్ ముఖర్జీ 1901 జులై 6న కలకత్తాలో జన్మించారని తెలిపారు. అతి బీద కుటుంబంలో జన్మించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ మరియు హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించారు. ముఖర్జీ తొలుత భారత జాతీయ కాంగ్రెస్ తరుపున బెంగాల్ శాసనమండలికి ఎన్నికయ్యారు. 1941-42లో బెంగాల్ ప్రావిన్స్ మొదటి ఆర్థిక మంత్రిగా పని చేశారన్నారు. గొప్ప జాతీయవాది, మానవతావాది అని తెలిపారు.

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పి.వి. చలపతిరావు మాట్లాడుతూ స్వాతంత్ర్యానంతరం ముఖర్జీకి జవహర్ లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో పరిశ్రమల శాఖామంత్రిగా చోటు కల్పించారని తెలిపారు. 1949లో నెహ్రూ పాకిస్తాన్ ప్రధానమంత్రి లియాఖత్ అలీఖాన్‌తో జరిపిన ఢిల్లీ ఒప్పందం అనంతరం ఏప్రిల్ 6, 1950న ముఖర్జీ వారి మంత్రి పదవికి రాజీనామా చేశారన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు మీా గోపాల్కర్‌తో చర్చలు జరిపిన అనంతరం అక్టోబర్ 21, 1951లో ఢిల్లీలో ముఖర్జీ భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించారని తెలిపారు. ఆ పార్టీ సంస్థాపక అధ్యక్షుడిగా ముఖర్జీ వ్యవహరించారన్నారు. ముఖర్జీ గోహత్య మరియు కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే 370 రాజ్యాంగ ప్రకారణకు తీవ్రంగా వ్యతిరేకించారన్నారు. దేశంలో 2 జాతీయ పతాకాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధాన మంత్రులు ఉండటాన్ని ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పదాధికారుల, బీజేపీ శాసనసభాపక్షనేత పి. విష్ణుకుమార్ రాజుతో కలిసి బీజేపీ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పదాధికారులు కాశీ విశ్వనాథరాజు, బి. నరేంద్ర ప్రకాష్, కె. రాజ కుమారి, సుబ్బరామి రెడ్డి, కె. రత్న కుమారి, నగర ప్రధాన కార్యదర్శి యు. అప్పలకొండ యాదవ్, ఎ. కేశవకాంత్, ఎం. రవీంద్ర మరియు కార్యకర్తలు, నాయకులూ ముఖర్జీకి నివాళులు అర్పించారు.

## వచ్చే ఎన్నికల్లో మన పార్టీ విజయం తథ్యం

### టిడిపి సాధారణ సమావేశం



భీమునిపట్నం: స్థానిక గంటా శ్రీనివాసరావు కార్యాలయంలో భీమిలి టిడిపి డివిజన్ సాధారణ సమావేశం అధ్యక్షుడు గంటా నూకరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో భీమిలి డివిజన్ పార్టీలో మిగిలిన కార్యవర్గ సభ్యుల పేర్లున అధ్యక్షుడు గంట నూకరాజు తెలిపారు. తెలుగు యువత అధ్యక్షునిగా కనకల అప్పలనాయుడు, జనరల్ సెక్రటరీ కంచెర్ల కామేష్, బి.సి సెల్ అధ్యక్షుడు సంకురుబుక్త జోగారావు, ప్రధాన కార్యదర్శి బుత్తల అప్పారావు, మహిళా అధ్యక్షురాలు పైడిపిల్లి ఎల్లయ్యమ్మ, కార్యదర్శి కొప్పిలి దుర్గా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గూడపు రాజు, ప్రధాన కార్యదర్శి కొప్పిలి గురుమూర్తి, లీగల్ సెల్ అధ్యక్షులు చోడిపిల్లి సాయి శంకర్, ప్రధాన కార్యదర్శి గండిబోయిన త్రినాధ్, మైనార్టీ సెల్ షేక్ సాబ్జి, షేక్ భషీర్, టిఎన్ టియుసి అధ్యక్షులు వియ్యపు. పోతురాజు ప్రధాన కార్యదర్శి వాసుపల్లి అప్పారావు, కల్చరల్ కమిటీ అధ్యక్షుడిగా కె.ఎస్. ఆర్ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి సిరిగుడి సూర్యనారాయణ, వాణిజ్య విభాగం అధ్యక్షుడుగా దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్. కె.వి సత్యనారాయణ, ఎస్. టి సెల్ అధ్యక్షుడుగా శీరం రాము, ప్రధాన కార్యదర్శి సీరం అప్పన్న, తెలుగు యువత అధ్యక్షుడు కోనాడ నారాయణరావు, ప్రధాన కార్యదర్శి డెక్కతి సూర్యనారాయణలు ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా తెలుగు యువత అధ్యక్షుడు కనకల అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ పదవికి నేను రెండవ సారి ఎన్నికయినందుకు ఎంతో సంతోషంగా ఉన్నాదని అన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తాని తెలిపారు. బి.సి సెల్ అధ్యక్షుడు సంకురుబోతు జోగారావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపొందడానికి మనమంతా కృషి చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. భీమిలి డివిజన్ పార్టీ అధ్యక్షుడు గంటా నూకరాజు మాట్లాడుతూ అందరూ పార్టీ కోసం కష్ట పడి పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో మన పార్టీ విజయం తథ్యమని అన్నారు.

# ఎక్స్ అప్రెంటిస్‌లకు ఉద్యోగం కల్పించాలి

### ఏ.యస్.డితో ఎమ్మెల్యే గణబాబు..

విశాఖపట్నం: నేవల్ డాక్ యార్డ్ ఎక్స్ అప్రెంటిస్‌లకు తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని విశాఖ పశ్చిమ నియోజక శాసన సభ్యులు గణబాబు డిమాండ్ చేశారు. గత నలభై రోజుల పాటు విశాఖ నావెల్ డాక్ యార్డ్ ఎదురుగా డాక్ యార్డ్ లో శిక్షణ పొందిన ఎక్స్ అప్రెంటిస్ లకు ఉద్యోగం కల్పించ కుండా ద్వంద వైకిరితో వ్యరిస్తున్న డాక్ యార్డ్ యాజమాన్యం తీరుకు నిరసనగా పూర్వ అప్రెంటిస్ లు చేపట్టిన నిరాహారదీక్ష కు అయన సంఘీభావం ప్రకటించారు. దీనిపై యాజమాన్యం పట్టించుకుపోవడంతో ఎక్స్ అప్రెంటిస్ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే గణబాబు గురువారం నాడు విశాఖ నేవెల్ ఏ.యస్.డి తో ఎక్స్ అప్రెంటిస్ ల సమస్యల పై చర్చలు జరిపారు. అప్రెంటిస్ లకు సంబంధించిన పలు కీలక అంశాలు ఏ.యస్.డి తో చర్చించడం జరిగింది. ఆయన దృష్టికి డాక్ యార్డ్ లో జరిగిన అక్రమ నియామకాలు, అప్రెంటిస్ లకు జరిగిన అన్యాయం గురుంచి వివరించారు. అయితే ఈ విషయం పై స్పందించిన ఏ.యస్.డి కొన్ని కీలక అంశాలను ఎమ్మెల్యే తో చెప్పారు.

అయితే ఏ.యస్.డి సమాధానం పై సంతృప్తి లేకపోవడంతో మరోసారి చర్చలు జరపాలని, అందుకు అవకాశం ఇవ్వాలని ఆయనను కోరడంతో దీనికి ఆయన సానుకూలంగా స్పందించారు. దీనితో మరోసారి చర్చలు జరిగే అవకాశం ఉంది. అనంతరం గణబాబు మాట్లాడుతూ మీరు చేస్తున్న ఈ న్యాయ పోరాటానికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుందని అన్నారు అలాగే మీరు ఆందోళన చెందవద్దు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అప్రెంటిస్ అసోసియేషన్ సభ్యులు కోటేశ్వరరావు, వెంకట్రావు, సురేష్, రమేష్, ప్రసాద్, చంద్రశేఖర్, చందు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల మధ్య పుట్టినరోజు వేడుకలు

భీమునిపట్నం: దివ్యాంగులతో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తగరపువలస శబరిమల టైల్స్ యజమాని నర్సింగరావు అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా దీపాల్ భవన్‌లో ఉన్న దివ్యాంగులతో పుట్టినరోజు వేడుకలు జరుపుకొని వారిమధ్య కేక్ కట్ చేసి అందరకి పంచారు. అనంతరం వారికి అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవిధంగా వేడుకలు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వుయ్ కేర్ యు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, సభ్యులు పాల్గొన్నారు.

## ఏ శిక్షకైనా రెడీ

### వాస్తవాలు తెలుసుకుని మాట్లాడండి

### పవన్ కల్యాణ్‌కు బండారు సత్యనారాయణ హెచ్చరిక

విశాఖపట్నం: వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని, లేనిపక్షంలో భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని పెందుర్తి శాసన సభ్యుడు బండారు సత్యనారాయణ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ను హెచ్చరించారు. పెందుర్తి పర్యటనలో పవన్ కళ్యాణ్ తనపై, తన కుమారుడి పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై అయన క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు.

ఎవరో ఇచ్చిన రాతలపై కూతలు పెట్టడం అనుచితమన్నారు. సబ్బవరం పరిధిలో పెట్రోలియం యూనివర్సిటీకి రెండొందల ఎకరాలు రైతులకు పరిహారం ఇచ్చి సేకరించారని, నేను నా కుమారుడూ కలిసి మూడువేల ఎకరాలు దోచామని పవన్ ఆరోపించారన్నారు. మీరు అధ్యయనం చేయకుండా ఆరోపణలు చేయటం ఏమిటి అని ప్రశ్నించారు. ఫార్మా సిటీ లో కాలుష్య పరిశ్రమలు మేము తెచ్చినవి కాదని, గతంలోనే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యవం లోనే ఫార్మా సిటీ వచ్చిందని, దానిపై కాలుష్యానికి వ్యతిరేకంగా మేము ఉద్యమం చేశామని గుర్తు చేశారు. మేము చేసిన ఉద్యమం ఫలితంగానే నేడు తాడి గ్రామం తరలింపునకు సిద్ధమైందన్నారు.

ముదపాక గ్రామ భూములకు తనకూ ఏ విధమైన సంబంధం లేదని, గ్రామ ప్రజలు వద్దనగానే సిఎం చంద్రబాబు అక్కడ లాండు పూలింగ్ ఆపేశారన్నారు. ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా తెలుగుదేశం ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదన్నారు. నా మీద ఒక్క ఆరోపణ లేదు. వందకోట్లు కూడబెట్టానంటున్నారు. ఆస్తి అమ్ముకున్నా గానీ కూడబెట్టలేదు. ఎమ్మెల్యేగా ఒక్క రూపాయి అధికంగా సంపాదించినా ఏ శిక్షకైనా సిద్ధమని బండారు సవాల్ విసిరారు.

## గిరిజన గ్రామాల్లో దోమల మందు పిచికారీ

రావికమతం: కొత్తకోట పిహెచ్‌సి పరిధిలోని 25 గిరిజన గ్రామాల్లో ముందస్తు జాగ్రత్తగా ఎసిఎం 5శాతం మందును పిచికారీ చేయిస్తున్నారు. ఆయా గిరిజన గ్రామాల్లో సీజన్‌లో దోమ కాటువల్ల మలేరియా జ్వరాలు ఎక్కువగా వస్తుంటాయి. ఇందుకు దోమల నివారణకు ఏసిఎం మందును అన్ని గ్రామాల్లో ముందస్తుగా పిచికారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో కొత్తకోట హెచ్ఎస్ మల్లిబాబు, కొట్నాబిల్లి, గదబపాలెం గ్రామాల్లో ఈ మందు పిచికారీ కార్యక్రమాన్ని వేగవంతంగా చేస్తున్నారు.

## కాలువల్లో పూడిక తొలగింపు

యలమంచిలి రూరల్: పట్టణంలోని ప్రధాన కాలువల్లో మురుగు తొలగింపునకు ప్రత్యేక చైన్ ప్రొక్లెయినర్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి ప్రారంభించారు. మెయిన్‌రోడ్డుపై ఇరువైపులా ఉన్న ప్రధాన కాలువలతో పాటు పట్టణంలోని పలు ప్రాంతాల్లో కాలువలు పూడికపేరుపోయాయి. వీటిని తొలగించాలంటే యంత్రసాయంతోనే చేయాలని మున్సిపాలిటీ నిర్ణయించడంతో ఈ పనులు ప్రారంభించామని రమాకుమారి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎంపిడిఒ కార్యాలయం వీధిలో ఉన్న కాలువల్లోని మురుగును యుద్ధ ప్రాతిపదికన తొలగించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు.

## హెచ్.పీ.సీ.ఎల్ ద్వారా వినూత్న స్వచ్ఛత కార్యక్రమం

ఆరిలోవ: జులై 1 నుండి ప్రారంభమైన స్వచ్చతా పక్షోత్సవాలలో భాగంగా హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ వారు ఆరిలోవలోని తమ స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ ద్వారా సాంకేతికత అధారంగా వినూత్న అవగాహనా కార్యక్రమం శుక్రవారం నుండి ప్రారంభించారు. స్మార్ట్ మొబైల్ కలవారందరూ క్రింద ప్రచురించిన క్యూ.ఆర్.కోడ్‌ను స్కాన్ చేసి తమ నంబరు నమోదు చేసుకోవాలి. స్కాన్ సౌకర్యం లేనివారు, tiny.cc/hpcl-sb లింక్ వాడి, కేవలం ఒకే క్లిక్‌తో స్వచ్ఛతకు అమోదం తెలుపవచ్చు. ప్రతిరోజూ లక్కీ డిప్ ద్వారా ముగ్గురు విజేతలను ఎన్నుకుని, ముగింపోత్సవం నాడు అనూహ్య బహుమతులు అందజేయబడతాయని, ఏ ప్రాంతం వారైనా ఇందులో పాల్గొన వచ్చునని, ఇన్స్టిట్యూట్ ఇంచార్జ్ సీ.వీ.నరసింహ దాసు ఒక ప్రకటలో తెలిపారు.

## పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు



భీమునిపట్నం: ప్రపంచ జూనోసోస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు వేశారు. స్థానిక పశు వైద్యశాల సహాయ సంచాలకుల డాక్టర్ ఆర్ నీలయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందుకు గాను జివిఎంసి అందుబాటులో టీకాలు ఉంచింది. ఇంకా ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ పి.దుర్గాప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రామికుల సంక్షేమానికి జగ్జీవన్‌రామ్ కృషిచేశారు

### వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయం: దేశంలో శ్రామిక వర్గాల సంక్షేమానికి ఉపయుక్తమైన పటిష్ట చట్టాలను తయారు చేసి వీరి అభివృద్ధికి బాబు జగ్జీవన్‌రామ్ కృషిచేసారని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ విభిన్న మంత్రిత్వ శాఖలకు చేపట్టిన జగ్జీవన్‌రామ్ ప్రతీ శాఖలో తనదైన ముద్రను వేసుకున్నారన్నారు. బీహార్‌లో గ్రామీణ ప్రాంతంలో పుట్టి తన స్వశక్తితో ఉపప్రధాని స్థాయికి ఆయన చేరుకున్నారన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.రామ మోహన రావు, పి.ఎస్ అవధాని, పాలక మండలి సభ్యులు ఆచార్య ఎం.ప్రసాద రావు, పి.విశ్వనాథం, హరి ప్రకాష్, యోహాన్ బాబు, సుధాకర్, ప్రేమానందం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనాలకు నిధులు

కొయ్యూరు : మండలంలో పది పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణాలకు రూ.150లక్షలు మేర నిధులు మంజూరైనట్లు ఎంపిపి జి.సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులతో పంచాయతీ భవన నిర్మాణాలు జరుగుతాయన్నారు. మండలంలో కొమ్మిక, ఆడాకుల, బకులూరు, చింతలపూడి, కినపర్తి, రత్నంపేట, మూలపేట, రావణాపల్లి, బట్టపణుకుల, బూదరాళ్ల గ్రామ పంచాయతీలకు కొత్తగా భవన నిర్మాణాలకు నిధులు మంజూరైనట్టు వివరించారు.

### నిబంధనలను ఉల్లంఘిస్తే

## ఆటోలను సీజ్ చేస్తాం

### ఎంవి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ

నర్సీపట్నం : ఆటో డ్రైవర్లు నిబంధనలు ఉల్లంఘిస్తే ఆటో సీజ్ చేస్తామని నర్సీపట్నం మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంజీవరావు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించి నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. కర్నూలు జిల్లా సోమయాజులపల్లి వద్ద జరిగిన ఆటో ప్రమాదం వద్ద 9 మంది ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందారన్నారు. ఇకపై ఆటోలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అధిక లోడు వెళు న్న ఆటోలను సీజ్ చేస్తామన్నారు. సీజ్ చేసిన ఆటోలను ఆర్టీఒ కార్యాలయంలో విడుదలచేస్తామన్నారు.అదే విధంగా స్కూల్ పిల్లలను పరిమితికి మించి తీసుకువెళ్లే ఆటోలను స్కూల్ యాజమాన్యం అనుమతించకూడదని సూచించారు.

# కాలువల పూడికతీతకు ప్రాధాన్యత నివ్వండి

విశాఖపట్నం :- కాలువల పూడికతీతకు ప్రాధాన్యతనివ్వాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా 13వ వార్డు ఆదిత్య కాంప్లెక్స్ వద్ద డ్రెయిన్ బ్లాక్‌ను శుక్రవారం పరిశీలించారు. మురికియే వ్యాధులకు కారణంగా అభిప్రాయపడ్డారు. ఎటువంటి మురుగు, వాననీరు నిల్వ ఉండకుండా అన్ని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆదిత్య కాంప్లెక్స్‌లో మురుగు నీరు ప్రవాహానికి ఆటంకం ఏర్పడినందున దానిని తెరచి కల్వర్ట్ కట్టాలని కోరారు. బి.జె డయగ్నొస్టిక్ సెంటర్ కాలువ ప్రవాహాన్ని పరిశీలించారు. ఆదిత్య కాంప్లెక్స్, రాజేంద్రనగర్ పార్కు డ్రెయిన్, కల్వర్టు లను ఏర్పాటు చేయడానికి ఆయా వ్యక్తులకు లేఖరాయాలని పేర్కొన్నారు.

అదేవిధంగా మెయిన్ రోడ్ పై స్వీపింగ్ సక్రమంగా నిర్వహించేలా చూడాలని 13వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్తిబాబును ఆదేశించారు. పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ పి.నల్లనయ్య, ఏసిపి నాయుడు, డి.ఇ శ్రీనివాస్, ఏ.ఇ నాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కృష్ణమూర్తి, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# విజయభాను సంపాదకీయం

## కొత్త రాజకీయాలను కోరుకుంటున్నారు

పాత పార్టీల పట్ల రోత పుట్టిందనీ, ప్రజలు కొత్త రాజకీయాలను కోరుకుంటున్నారనీ మెక్సికో అధ్యక్ష ఎన్నిక మరోసారి చాటి చెప్పింది. మెక్సికో అధ్యక్ష పదవికి ఇటీవల జరిగిన ఎన్నికలో రెండు పాత పార్టీలను కాదని దేశ ప్రజలు కొత్త పార్టీతో ముందుకు వచ్చిన లోపెజ్ ఆబ్రడార్‌కు పట్టం కట్టడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ప్రజలు సంప్రదాయ రాజకీయపక్షాల పట్ల విసుగెత్తి ఉన్నారు. మతం, సిద్ధాంతం, పార్టీ శ్రేణులు పునాదిగా ఏర్పడిన పార్టీలు బలహీనపడుతున్నాయి. ప్రజల సమస్యలకు ఆచరణ సాధ్యమైన పరిష్కారాలతో ముందుకొచ్చిన, నిజాయితీగా కనిపించిన నాయకులను, పార్టీలను ప్రజలు ఆదరిస్తున్నారు. ఫ్రాన్స్‌లో ఎన్ మార్చ్ ఉద్యమం ప్రజాదరణ పొంది ఎమాన్యూల్ మాక్రన్ అధికారం చేపట్టారు. ఇటలీలో ఫైవ్ స్టార్ మువ్‌మెంట్ కూడా ఇదే రీతిలో ప్రజాదరణ పొంది అతి పెద్ద పార్టీగా అవతరించింది. బ్రిటన్‌లో లేబర్ పార్టీ నాయకుడిగా జెరెమీ కార్బిన్ అనూహ్యంగా ముందుకు వచ్చారు. యూకే ఇండిపెండెంట్ పార్టీ ఒక దశలో ఇంగ్లండ్‌లో బలమైన రాజకీయ శక్తిగా అవతరించింది. మెక్సికోలో కూడా రాజకీయ వ్యవస్థ పతనమైంది. రెండు ప్రధాన పార్టీలు ప్రజల అభిమానాన్ని కోల్పోయాయి. యధాతథ స్థితిని బద్ధలు కొట్టాలని, కొత్త రాజకీయాలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ దశలో లోపెజ్ ఆబ్రడార్ మువ్‌మెంట్ ఫర్ నేషనల్ రిజెనెరేషన్ అంటూ కొత్త పార్టీ నెలకొల్పి దేశాధ్యక్ష పదవికి పోటీ చేసి విజయం సాధించారు. మెక్సికోలో 1929 నుంచి దాదాపు ఏడు దశాబ్దాల పాటు ఇన్‌స్టిట్యూషనల్ రివల్యూషనరీ పార్టీ (పీఆర్‌ఐ) పాలనే సాగింది. ఈ ఏక పార్టీ పాలనపై విసుగెత్తిన ప్రజలు ప్రత్యామ్నాయం కోసం చూస్తున్న దశలో మాకూ అవకాశం ఇవ్వండి అంటూ నేషనల్ యాక్షన్ పార్టీ (పీఏఎన్) ముందుకు వచ్చింది. 2000 సంవత్సరంలో పీఏఎన్ గెలిచింది. కానీ పరిపాలనలో మార్పు రాలేదు. అవినీతి పెచ్చరిల్లింది. 2006లో కూడా మళ్ళా అదే పార్టీని రెండో సారి గెలిపించి చూశారు. అయినా ఫలితం కనబడలేదు. ప్రభు త్వం మాదక ద్రవ్య ముఠాలపై యుద్ధం ప్రకటించింది. దీంతో హింసాకాండ మరింత పెరిగింది. దశాబ్దానికి పైగా సాగిన పీఏఎన్ పాలనలో లక్ష మంది వరకు మరణించి ఉంటారని అంచనా. 2012 ఎన్నికలలో పాత పార్టీ పీఆర్‌ఐ కొత్త రంగు పులుముకొని అనేక హామీలతో ముందుకు వచ్చింది. దీంతో ఈ సారి మళ్ళా పీఆర్‌ఐకి పట్టం కట్టి చూశారు. కానీ పరిస్థితిలో మార్పు రాలేదు. హింసాకాండ తారస్థాయికి చేరుకున్నది. అవినీతి తీవ్రస్థాయికి చేరుకున్నది. ప్రజల్లో అసమానతలు పెరిగాయి. పేదరికం పెచ్చరిల్లింది. దేశంలో పరిస్థితి పూర్తిగా దిగజారింది. 2017లో 25 వేల మంది హత్య జరిగింది. ఈ ఏడాది మొదటి ఐదు నెలల్లోనే ఈ హత్యల సంఖ్య గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే పదిహేను శాతం పెరిగింది. 2018 ఎన్నికల సందర్భంగా 130 మంది రాజకీయ నాయకుల హత్య జరిగింది. ప్రజలకు కనీసం భద్రత కరువైంది. రాజకీయపక్షాలకు పేదరిక నిర్మూలన అనే కార్యక్రమమే లేదు. రాజకీయ, సామాజిక విలువలు పతనమైపోయాయి. ఏడు దశాబ్దాలుగా సాగిన ఏక పార్టీ పాలన, దాదాపు రెండు దశాబ్దాలుగా సాగిన రెండు పార్టీల పాలన ప్రజలను మెప్పించలేకపోయాయి. రెండు పార్టీలలో ఏది అధికారానికి వచ్చినా పరిపాలనలో తేడా లేదని ప్రజలకు అర్థమైంది. ఆబ్రడార్ యువకుడిగా ఉన్నప్పుడు దేశాన్ని డెబ్బయేండ్లపాటు ఎదురులేకుండా పాలించిన ఏకైక పార్టీ పీఆర్‌ఐలోనే చేరారు. కానీ ఈ పార్టీలో ఉన్నంత కాలం మార్పు సాధ్యం కాదని భావించి, కొత్తగా డెమొక్రాటిక్ రివల్యూషనరీ పార్టీ ఏర్పాటులో భాగస్వాములయ్యారు. కానీ ఆ పార్టీలో కూడా ఆబ్రడార్‌కు సంతృప్తి కలుగలేదు. చివరికి తన ఆలోచనలకు తగినట్టుగా సొంత పార్టీ పెట్టుకోవాలనే నిర్ణయానికి వచ్చారు. జాతి పునరుజ్జీవనాన్ని కోరుతూ- మువ్‌మెంట్ ఫర్ నేషనల్ రిజెనెరేషన్ (మొరేనా) అనే కొత్త పార్టీ స్థాపించి, ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేశారు. 2006, 2012 అధ్యక్ష ఎన్నికలలో పోటీ చేసినా విజయం సాధించలేదు. అయినా సహనంతో తన విధానాలను ప్రచారం చేస్తూ పోయారు. మాఫియా రాజ్యాన్ని అంతం చేస్తానని, అవినీతిని నిర్మూలిస్తానని ప్రచారం సాగించారు. సంక్షేమ పథకాలను ప్రవేశ పెడతానని వాగ్దానం చేశా రు. అవినీతిని నిర్మూలించడం ద్వారా మిగిలిన నిధులను సంక్షేమ పథకాల కోసం వెచ్చిస్తానని వివరించారు. యధాతథస్థితిని రూపు మాపి మెక్సికోలో విప్లవాత్మక మార్పులను తీసుకొస్తానన్న ఆబ్రడార్ మాటలు ప్రజలకు విశ్వాసం కలిగించాయి. లోపెజ్ ఆబ్రడార్ వామపక్షవాదిగా గుర్తింపు పొందినప్పటికీ, రాజ్యాంగవ్యవస్థ పరిధిలోనే సంస్కరణలు ప్రవేశపెడతానని చెప్పారు.

## 11 నుంచి గీతం న్యాయ కళాశాల అడ్మిషన్లు

సాగర్‌నగర్ : గీతం విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల స్కూల్ ఆఫ్ లా 2018-19 విద్యా సంవత్సరానికి న్యాయ విద్యా కోర్సులకు ఈ నెల 11నుంచి అడ్మిషన్లు నిర్వహిస్తోందని స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ వై.సత్యన్నారాయణ తెలిపారు.న్యాయవాద వృత్తిలో ప్రవేశించాలనే వారికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ప్రధాన అర్హతగా గీతం స్కూల్ ఆఫ్ లా ఐదేళ్ల న్యాయ విద్యా కోర్సులలో ప్రవేశాలను కల్పిస్తోందని, ఆర్ట్స్ మరియు కామర్స్ సబ్జెక్టులతో ఇంటర్ పూర్తి చేసిన వారికి సహితం న్యాయ విద్యను అభ్యసించేందుకు అవకాశం లభిస్తుందని ఆయన తెలిపారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బిసిఐ) అనుమతితో నిర్వహిస్తున్న న్యాయ విద్యా కోర్సులలో ప్రవేశానికి వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు అధికంగా ఆసక్తి కనబరుస్తున్నారు. గీతం స్కూల్ ఆఫ్ లా ద్వారా ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బి.ఎ., ఎల్‌ఎల్‌బి (ఆనర్స్) కోర్సును, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ తో కలసిన ఎల్‌ఎల్‌బి ఆనర్స్ కోర్సును, మూడేళ్ల ఎల్‌ఎల్‌బి కోర్సును, రెండేళ్ల ఎల్‌ఎల్‌ఎమ్ (ఐపిఆర్ & ఎడిఆర్) కోర్సును నిర్వహిస్తున్నారు. కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్-2018) లేదా లా స్కూల్ అడ్మిషన్ టెస్ట్ (ఎల్‌శాట్-2018) లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పై కోర్సులలో నేరుగా ప్రవేశాలు కల్పిస్తామని స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ వై.సత్యన్నారాయణ తెలిపారు.

**గీతం స్కూల్ ఆఫ్ లా ప్రత్యేకతలు:**

న్యాయ విద్యా కోర్సులలో ప్రత్యేక అంశంగా డ్రాఫ్టింగ్, ప్లీడింగ్, కన్వేన్సింగ్ వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ లా గౌరవ ప్రొఫెసర్లుగా దేశంలోని ప్రముఖ న్యాయ కోవిదులు వ్యవహరిస్తున్నారని వారితో త్వరలో ప్రత్యేక న్యాయ అంశాలపై ప్రసంగాలను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. న్యాయ విద్యా కోర్సులు అభ్యసించే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కోటి రూపాయలతో గ్రంథ సముదాయాన్ని ఏర్పాటు చేశామని అలాగే ప్రత్యేక మూట్ కోర్టు హాల్‌ను నిర్మించామని పేర్కొన్నారు.

ప్రస్తుతం వివిధ రాష్ట్రాలకు చెందిన వంద మందికి పైగా విద్యార్థులు గీతం స్కూల్ ఆఫ్ లా లో న్యాయ విద్యను అభ్యసిస్తున్నారని డైరక్టర్ తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ లా లో ప్రవేశం పొందగోరే వారు వివరాలకు గీతం వెబ్‌సైట్ www. gitam.edu ను పరిశీలించవచ్చునన్నారు.

## మెకానికల్ ఇంజనీరింగ్‌కు విస్తృత అవకాశాలు

### గీతంలో జర్మనీ కంపెనీ నిపుణుడు రామకృష్ణ




సాగర్‌నగర్ : మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారికి విస్తృతమైన ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయని ముఖ్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తయారు చేయడం సవాళ్ళుతో కూడినదని జర్మనీ కంపెనీ గ్లాట్ సిస్టమ్స్ సీనియర్ డిజైన్ ఇంజనీర్ జానక్ రామకృష్ణ తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యా రు. మెకానికల్ ఇంజనీరింగ్‌లో లభించిన నైపుణ్యం ఆధారంగా ఔషధ పరిశ్రమకు అవసరం అయ్యే మందులు, క్యాప్సూల్ తయారీ మిషన్లను రూపొంది స్తున్నట్లు ఆయన తెలిపారు.రోబోట్‌లు, కార్ల తయారీ నుంచి రాకెట్‌లు,విమానాల వరకు అన్నింటిలోను మెకానికల్ ఇంజనీరింగ్ నిపుణుల అవసరం ఉంటుం దన్నారు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎమ్.ఆర్.ఎస్.సత్యానారాయణ మాట్లాడుతూ గీతం నుంచి ప్రతిష్ఠాత్మక వాహన తయారీ సంస్థలలో పూర్వవిద్యార్థులు కీలక స్థానాలలో పనిచేస్తున్నారని, మారుతి సుజికీ, ఫీయట్ వంటి సంస్థలతో పాటు రక్షణ పరిశోధనా సంస్థలలోని గీతంకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ ఆధ్యక్షత వహించారు.

## గిరిజనులు వైఎస్సార్ పార్టీకి అండగా వుండాలి

### కుంబా రవిబాబు



అనంతగిరి : మండలంలోని కాశీపట్నం పంచాయతీ కేంద్రంలో మాజీ శాసనసభ్యుడు కుంబా రవిబాబు ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు మాజీ సర్పంచ్ లు గిరిజనులు కలసి ర్యాలీ చేసారు రవిబాబు మాట్లాడుతూ జగనన్న పెట్టిన నవరత్నపథకాలకు గిరిజనులు ఆకర్షితలవుతున్నారని జగనన్న అధికారంలోకి రాగానే 45ఏల్లు దాటిన వారికి వృద్దాప్య పెన్షన్లు అందిస్తామని హామీ ఇవ్వడం చాలా అద్భుతమైన విషయం అని పలువురు నాయకులు అభిప్రాయ పడ్డారు బొర్రా మోటార్ యూనియన్ ప్రెసిడెంట్ దుడ్డుసింహాచలం ఆద్వర్యంలో బుజ్జి .చిన్న .రాంబాబు. రమేష్. తదితరులు పార్టీలో చేరారు కాంగ్రెస్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో నేను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు గిరిజన ప్రాంతంలో లక్షా ఎనిమిది వేలు ఎకరాల కు పట్టాలు పంపిణీ చేసిన ఘణత అప్పటి ముఖ్యమంత్రి దేనని ఇప్పుడు ఏగిరిజనులకు సాగు పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని ఆయన అన్నారు కనుక గిరిజనులు అందరూ వైయస్సార్ పార్టీకి అండగా ఉండి జగనన్నకు అండగా ఉండాలని ఆయన కోరారు.

## ప్రేమ సమాజం పద్మకు నగదు అందజేత



విశాఖపట్నం: ప్రేమ సమాజంలో ఆశ్రయం పొంది ఇటీవల పెండ్లి చేసుకున్న పద్మకు పెళ్లి నిమిత్తం వచ్చినటు వంటి సుమారు 5తులాలు బంగారం, రూ.1,25 000/-లు నగదును ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపం దంపతుల ఇరువురి పేరున అందజేయడం జరిగింది. పాయకరావుపేట వాస్తవ్యులు కక్కిరాల సత్యనారాయణ, పద్మ దంపతులకు ప్రేమ సమాజము గౌరవ కార్యదర్శి మట్టపల్లి హనుమంతురావు చేతుల మీదుగా బంగారం, నగదును అందజేశాము. పైన అందజేసిన బంగారం, వెండి నగదు దాతలు సహకారంతో లభించింది. దంపతులు ఇరువురూ ప్రేమ సమాజం కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సమాజము సంయుక్త కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, సభ్యులు డి.సింహాచలం, పిఆర్‌ఓ ఎం.వి.రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమకవి సమయం

### 'ప్రజాస్వామ్యం పంచలపాలు'

ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం ఎక్కడున్నాది, ఎక్కడున్నది?
దోపిడిదారుల చేతుల్లో దోబూచులాడుతున్న ప్రజాస్వామ్యం
ఎవడు మెచ్చిన ప్రజాస్వామ్యం, ఎవడు నచ్చిన ప్రజాస్వామ్యం
ఓటు లేని వాళ్లతో ఓటర్ల లిస్టులు
ఓటు లేని వాళ్ళు ఓట్లు వేస్తుంటే
ఓట్ల పథకం, నోట్లకమ్ముడుపోతే
ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం ఎక్కడున్నాది, ఎక్కడున్నది
చేతకాక చేతులెత్తేసిన కమీషన్లు
బూతుల దగ్గరే బ్రోకర్లందరు డబ్బులు పంచి రిగ్గింగ్ చేస్తే
చోద్యం చూస్తూ కూచున్న లంచగొండులు పోలీసు వ్యవస్థతతో
ప్రభుత్వానికి తొత్తులుగా మారిన రిటర్నింగ్ ఆఫీసర్లుతో
పవర్ ప్రొసెసింగ్ పదిదారులు చూపే
తాగుబోతు దద్దమ్మ ఆఫీసర్లు
ఎక్కడినుంచో యిక్కడ బారులు తీరి ఓట్లు వేస్తుంటే
జ్ఞానులంతా అజ్ఞానులై ఓటింగే బహిష్కరిస్తే
కమీషనునే ఖాతరు చేయక బుడ్డి, డబ్బు, ముండల సరఫరా చేస్తూ ఉంటే
రాజ్యాంగాని కాలరాసి రాజ్యాంగం చేసే రాజకీయ పార్టీలు
ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం, భారతావనిలో ఎక్కడుంది?
మందుషాపులు, ముండల షాపుల, నోట్ల కట్టలతో నిండిపోతే
ముందుకు మూసి వెనకకు తెరిస్తే
పనికిమాలినవారు రాజకీయ నాయకులు రాజ్యమేలితే
చదువేలేసి లేబర్ క్లాస్ ఓట్ల బ్యాంకులైతే
ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యం ఎక్కడుంది, ఎక్కడుంది
ఈ బూర్జువాపార్టీలున్నన్నాళ్లు
రౌడీ షీటర్లే రాజ్యంలేలితే
చదువుకున్న మేధావులకు రాజకీయల్లో చోటు దొరకక
చచ్చు వెధవలై మిగిలిపోతే
ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం పంచల పాలు

...కవితా రచన
ప్రొ.అప్పాజి భగవాన్

## పంచాంగం

మాసం : నిజ జ్యేష్ఠ ; తిథి : నవమి రా.7.37; అశ్విని రా.3.37; రా.వ.11.35ల 1.12.

శనివారం 07-07-2018

**మేషం** : ప్రభుత్వ సంస్థలలోనివారు మార్పులకై చేయు ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తు లకు సమస్యలు తలెత్తినా తెలివితేటలతో పరిష్కరించగలుగుతారు. మీ సంతానం, పెద్దల ఆరోగ్యంలో మెలకువ అవసరం. **వృషభం** : బ్యాంకింగ్ అధికారులతో సంభాషించేటప్పుడు జాగ్రత్త వహించండి. ఉద్యోగస్తులు అధికారులతో సంభాషించేటప్పుడు మెలకువ అవసరం. నూతన వ్యాపారాలకు శ్రీకారం చుట్ట గలరు. **మిథునం** : కోర్టు వ్యవ హారాలలో చికాకులను ఎదు ర్కొంటారు. నూత నంగా పరిచయమైన వ్యక్తులపట్ల మెలకువ అవసరం. దంపతుల మధ్య కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర వుతాయి. వృత్తి, ఉద్యోగాలందు ఉన్నవారికి ఆదాయం బాగుంటుంది. మీ ప్రియ తముల పట్ల, ముఖ్యులపట్ల శ్రద్ధ పెరుగుతుంది. **కర్కాటకం** : రాజకీయాల లోని వారు ఆచితూచి వ్యవహ రించాల్సి ఉంటుంది. వాహనాలు, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు సంభవం. కష్ట సమయంలో బంధువులు అండగా నిలుస్తారు. ప్రముఖులతో చర్చలు జరపుతారు. స్త్రీలు అపరిచిత వ్యక్తులపట్ల మెలకువ అవ సరం. ఆలయాలను సందర్శిస్తారు. **సింహం** : ఉద్యోగస్తులకు బాధ్యతలు అధికం అవుతాయి. సంఘంలో మీ కీర్తి, ప్రతిష్టలు ఇనుమడిస్తాయని చెప్పవచ్చు. వైద్యులకు మెలకువ అవసరం. బంధుమిత్రుల రాకపోకలు పెరుగుతాయి. **కన్య** : కాంట్రాక్టర్లకు సదవకాశాలు లభించినా ఆర్థిక ఒత్తిడి ఎదుర్కొనక తప్పదు. మీ సంతానం మొండి వైఖరి మీకు చికాకు కలిగిస్తుంది. ఉద్యోగస్తులు అధికారులతో సంభాషించేటప్పుడు మెలకువ అవసరం. నూతన వ్యాపారాలకు శ్రీకారం చుట్టండి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. **తుల** : స్త్రీలకు ఆరోగ్యంలో చికాకులు తలెత్తినగానీ నెమ్మదిగా సమసిపోతాయి. హామీలు ఉండుట మంచిది కాదని గమనించండి. స్పెక్యులేషన్ చేయువారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఆడిటర్లకు గుర్తింపు, రాణింపు లభి స్తుంది. హోటల్, తినుబండారాల వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. **వృశ్చికం** : ఇతరుల ఆంతరంగిక విషయాలలో జోక్యం చేసు కోకండి. శత్రువులపై విజయం సాధిస్తారు. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తికరంగా సాగుతాయి. **ధనుస్సు** : రుణ ప్రయత్నాలు వాయిదా పడతాయి. కొత్త పరి చయాలు ఏర్పడతాయి. ప్రముఖులతో సంప్ర దింపులు జరపుతారు. మధ్య వర్తిత్వంవల్ల ఇబ్బంది పడతారు. ఖర్చులు అధికం. **మకరం** : కాంట్రాక్టర్లకు ఊహించని సమస్యలు తలెత్తినా పరిష్కరించుకో గలుగుతారు. ఆధ్యాత్మిక కార్య క్రమాలలో పాల్గొన్నప్పటికీ ఏకాగ్రత వహించలేరు. క్రయ, విక్రయ రంగాలలోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది. తొందర పడి వాగ్దానాలు చేసి సమస్యలను తెచ్చుకోకండి. **కుంభం** : మీ సంతానం కోసం ధనం అధికంగా వ్యయం చేస్తారు. బంధుమిత్రులతో కలిసి ఆల యాలను సందర్శిస్తారు. కొబ్బరి, పండ్లు, పూలు, చల్లని పానీయ వ్యాపారు లకు లాభ దాయకంగా ఉంటుంది. **మీనం** : నిరుద్యోగులకు ఇంటర్వ్యూలలో మెల కువ అవసరం. క్రయ విక్రయ రంగాల లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం దక్కుతుంది.

## ఘనంగా శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ జయంతి వేడుకలు




నర్సీపట్నం : భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త డాక్టర్ శ్యామాప్రసాద్‌ముఖర్జీ 117వ జయంతి వేడుకలు స్థానిక బిజెపి కార్యా లయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మడ్డు రామకృష్ణరాజు, గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకుల గాంధీ పాల్గని మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్ మన దేశం ఉందనడానికి శ్యామాప్రసాద్‌ముఖర్జీ విధానమే కారణమన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేయించడానికి కృషి చేశారన్నారు. అతి చిన్న వయస్సులో కలకత్తా మేయర్‌గా చేసిన ఘనత ఆయనదేనన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాకలపాటి అరవింద్‌రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె శ్రీనివాసరావు, కార్యదర్శి బంగారి ఎర్రినాయుడు, అసెంబ్లీ ఇన్‌చార్జ్ కాళ్ల సుబ్బారావు, ఒబిసి మోర్చ నాయకులు ఎల్.విక్రమ్, పచ్చిగోళ్ల ఈశ్వరరావు, పృద్వీరాజ్, జిల్లా మహిళా మోర్చ నాయకులు శీరంరెడ్డి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను పాఠశాలలకు పంపించాలి

### ఏటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు




తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఏటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు

కొయ్యూరు : డ్రాపౌట్స్ పిల్లలను పాఠశాలలకు పంపించాలని కొయ్యూరు ఏటిడబ్ల్యూఓ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని మారుమూల గ్రామాల్లో గరిమండ(జిపిఎస్), వంతమర్రి(జిపిఎస్), కునుకురు(ఎంపిపిఎస్) వంతమర్రి గ్రామాల్లో ఆయన పర్యటించారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను తెలియజేశారు. చదువు వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ తరహాలో చదువు చెబుతుందన్నారు. పిల్లలను పాఠశాలలకు పంపించి ప్రయోజకులను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంప హెచ్‌ఎం అంబటి రామారావు, బాలుర-1 వార్డెన్ తిరుపతిరావు, నడింపాలెం హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

## సరాగమాలిక కుమార్ ఇకలేరు

### - కాలేయ సంబంధిత వ్యాధితో హైదరాబాద్‌లో కన్నుమూత



విశాఖపట్నం : సరాగ మాలిక కుమార్ ఇకలేరు... కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మృత్యువుతో పోరాడుతూ తుదిశ్వాస విడిచారు. కళలకే తన జీవితాన్ని అంకితం చేసిన గాయకుడు, సరాగమాలిక ఆర్కెస్ట్రా నిర్వాహకుడు పి.శ్యామ్‌సుందర్ కుమార్ (54) గత కొంతకాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కుమార్‌ను హైదరాబాద్‌లోని ఓ ప్రవేటు హాస్పటల్‌లో వారం క్రితం కుటుంబ సభ్యులు చేర్పించారు. వెంటనే కాలేయ మార్పిడి ఆపరేషన్ నిర్వహించాలని వైద్యులు సూచించారు. ఆపరేషన్‌కి సంబంధించిన ఏర్పాట్లను కుటుంబ సభ్యులు చేస్తున్న తరుణంలో శుక్రవారం మధ్యాహ్నం 1.30 నిముషాలకు తుదిశ్వాస విడిచారని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. సినీ ప్రముఖులైన ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, ఎం.బాలమురళీ కృష్ణ, పి.సుశీల, ఎస్.జానకి, జమునారాణి, వి.రామకృష్ణ, సి.నారాయణరెడ్డి, వేటూరి, ఎం.ఎం.కీరవాణి, ఎల్.ఆర్.ఈశ్వరి వంటి అగ్ర సినీ ప్రముఖులతో కార్యక్రమాన్ని రూపొందించి అందరి ప్రశంశలు పొందారు. కుమార్ మరణవార్త తెలిసి విశాఖలోని కళాకారులు, అనేక ఆర్కెస్ట్రాల నిర్వాహకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. కుమార్‌కు భార్య సూర్యకుమారి, దత్తత చేసుకున్న కుమార్తె మేఘన ఉన్నారు. ఆయన స్వగ్రామం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం అత్తిలిలో శనివారం ఉదయం అంత్యక్రియలు నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలిపారు.

***మంచి కళాకారుని కోల్పోయాం: విశాఖ కళాకారుల సంఘం సంతాపం.***

గాయకుడిగా, నిర్వాహకుడిగా కళా రంగానికి విశేష సేవలందించిన సరాగమాలిక కుమార్ మృతి చెందడం దారుణమని విశాఖ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఓ ప్రకటనలో సంతాపం వ్యక్తం చేసింది. విశాఖ కళాకారుల సంక్షేమ సంఘానికి ఉపాధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా పేద కళాకారులకు అనేక సేవలందించారని పేర్కొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## సంస్కారవంతమైన విద్యకు నెలవు సంస్కృత కళాశాల

విజయనగరం : సంస్కారవంతమైన విద్యకు నెలవు, సరస్వతీదేవి కొలువు మన మహారాజా సంస్కృత కళాశాల అని కళాశాల ప్రాచార్యులు డాక్టర్ పెన్నేటి స్వప్నహైందవి అన్నారు. కళాశాలలో ఎస్ వి ఎన్ వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ భాష యొక్క ఔన్నత్యాన్ని గుర్తించి నేర్చుకున్నప్పుడు విద్యార్థులకు భాషపై పట్టు లభిస్తుందని, మహనీయుల పాదధూళితో పావనమైన ప్రదేశంలో చదువుకునే అవకాశంకలగడం విద్యార్థుల పూర్వజన్మ సుకృతమని అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎస్‌వివిఎన్ వాకర్స్‌క్లబ్ అధ్యక్షులు ఎ.శివరామకృష్ణ, పిఆర్ఓ జగన్నాధరావు కోశాధికారి సంతోష్‌లు విద్యార్థులకు పుస్తకాలను వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో బి.అప్పల నరసయ్య, టి.శ్రీరామమూర్తి, ఎస్ గిరిజాప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంతో
READY TO OCCUPY FLATS
విశాఖపట్నం, బౌడారా రోడ్డులో మనోరమా థియేటర్ ప్రక్కన ప్రధానమంత్రి ఆవాసయోజన పథకంతో, బెడ్‌రూమ్, కిచెన్, బాత్‌రూమ్‌తో గల ఫ్లాటు 2.67 లక్షల సబ్సిడీతో లభించును. సొంతగృహం లేనివారు మాత్రమే అర్హులు. కావలసిన వారు పరిశీలించి బుక్ చేసుకోగలరు.
STC PVT. LTD.
Visakhapatnam.
63010 38815
63010 31410
86889 26966
0891-2722459

## గృహాల ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ ఉల్లంఘించారు

### కలెక్టర్ వివరణ ఇవ్వాలని వైకాపా నేతల విజ్ఞప్తి




విజయనగరం : రాష్ట్ర ప్రభుత్వం నిన్న అట్టహాసంగా ప్రారంభించిన పక్కాగృహాల ప్రారంభ కార్యక్రమం ప్రజాస్వామ్యాన్ని పాతర వేసిందని, ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను అవమానించిందని, దీనిపై కలెక్టర్ జిల్లా ప్రజలకు వివరణ ఇవ్వాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సత్యాకార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో గల సాలూరు, కురుపాం నియోజక వర్గాలకు చెందిన వైసిపి గిరిజన శాసన సభ్యుల నియోజక వర్గాలలో జరిగిన గృహ ప్రారంబోత్సవాలలో వారిని ప్రక్కన పెట్టి ప్రోటోకాల్ కూడా పాటించక అధికార పార్టీ శాసన మండలి సభ్యుచే ప్రారంబింప చేసి ప్రజాప్రతినిధులను తీవ్రంగా అవమానించారని ఇది ప్రభుత్వ నిర్ణయమా లేక కలెక్టర్ నిర్ణయమా అన్నది ప్రజలకు తెలపాలని ఆయన కోరారు. పొరుగునున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన శాసనమండలి సభ్యునితో, కురుపాం నియోజక వర్గంలో పక్కా గృహాల ప్రారంబించడం అన్యాయమన్నారు. గృహనిర్మాణాలు ప్రారంభం పెద్ద బూటకమంటూ తెలుగుదేశం ప్రభుత్వం ఈ నాలుగేళ్లలో అధికారికంగా రెండు పర్యాయాలు ప్రారంబోత్సవాలు చేసి జిల్లాలో 40వేలు ఇల్లు ప్రారంబించినట్లు ప్రకటించందని ఇందులో ఇప్పటికి 15వేలు గృహాల నిర్మాణం పూర్తికాలేదని ఆయన వివరించారు. ఈ ఏడాదిలో మరో 19లక్షల ఇల్లు కడతామని ముఖ్యమంత్రి ప్రకటించడం ఎన్నికల ఆర్భాటంగా ఆయన అన్నారు. గతంలో కాంగ్రెస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో 4లక్షలు ఇళ్లు మంజూరు చేసి అర్హులైన ప్రతి పేదవానికి నీడ కల్పించిందని, ఈ ప్రభుత్వం ఇప్పటికి అర్హులైన వారికి న్యాయం చేయలేదని పట్టణ ప్రాంతాలలో ఇప్పటికి స్థల సేకరణ పూర్తి చేయలేదని శ్రీనివాసరావు ఆరోపించారు. జిల్లాకు చెందిన మంత్రి సుజయకృష్ణ రంగారావు నిన్న తన నియోజక వర్గంలో గల ఒక వార్డులో నిర్మించిన ఒకే ఒక్క ఇంటిని ప్రారంబించారంటే ఆ వార్డులో అర్హులైన లబ్దిదారులు లేరా అని ఆయన ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వం సుప్రీం కోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పందించ లేదని మంత్రి సుజయ్ మాట్లాడం హాస్యాస్పదంగా ఉందంటూ ఆయనలా పార్టీ మారడానికి ముందు ఒకలా, కండువా మార్చిన తరువాత వేరొకలా మాట్లాడే నైజం తమ పార్టీ అధినేతకు లేదని గత నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రత్యేకహొదా కోసం జగన్‌మోహన్‌రెడ్డి పోరాడుతున్న విషయాన్ని శ్రీనివాసరావు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు కొరకు తమ పార్టీ ఎంపీలు పదవులు త్యజించిన విషయం అధికార పార్టీనేతలు గుర్తు చేసుకుంటే మంచిదని ఆయన అన్నారు.

చంద్రబాబునాయుడులా మాటలు మార్చడం తమకు అలవాటు లేదన్నారు. రైల్వేజోన్ కోసం తెలుగుదేశం విశాఖలో నిర్వహించిన దీక్షలో మాజీ కేంద్రమంత్రి అశోక్‌గజపతిరాజు పాల్గొనడం విడ్డూరంగా ఉందని మూడున్నరేళ్లు కేంద్ర మంత్రిగా ఆయన రాష్ట్ర ప్రయోజనాల కొరకు పెదవి విప్పని విషయాన్ని శ్రీనివాసరావు ప్రస్తావించారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని 2019 ఎన్నికలలో తెలుగుదేశానికి తగిన గుణ పాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు డిసిసిబి ఉపాధ్యక్షులు చనమల్ల వెంకటరమణ, పిళ్లా విజయకుమార్, కె.వి.సూర్యనారాయణరాజు, పార్వతీపురం సమన్వయకర్త అలజంగి జోగారావు, అంబళ్ల శ్రీరాములు నాయుడులు పాల్గొన్నారు.

## టీడీపి హయంలో ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు

### 41వవార్డు మాజీ కార్పొరేటర్ పెంటకోట వరలక్ష్మి



కంచరపాలెం : రాష్ట్రంలో ప్రతి ఒక్కరు సొంత ఇల్లు కల్గి ఉండే లక్షంతో టీడీపి హయంలో ప్రతి ఒక్కరికి పక్క ఇల్లు నిర్మించి ఇదే విధంగా టీడీపి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని 41 వ వార్డు మాజీ కార్పొరెటర్ పెంటకోట విరలక్ష్మి పెర్కొన్నారు. ఈమేరకు జీవీఎంసీ 41 వ వార్డు పరిది ఆశివాని పాలెం వద్ద నిర్మించిన ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ ఇల్లు శుక్రవారం ఉదయం ఆమే ప్రారంబించారు. ఈ సందర్బంగా ఆమే మాట్లడుతూ ప్రతి పేద వాడికి కూడు, గుడ్డ , నీడ అందాలన్న దివంగత నేత ఎన్టీఆర్ లక్ష్యాన్ని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నెరవేరుస్తున్నారని అన్నారు. అదే విదంగా పేద మద్య తరగతి ప్రజలకు ఉచిత వైద్య తో పాటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా చర్యలు చెపట్టడం జరిగిందన్నారు .

కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పెంటకోట త్రినాధరావు, వార్డు నాయకులు కార్తీక్ కుత్తా , సుధా, జి.శ్రీను, ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ లబ్ది దారులు ఎస్.కృష్ణ, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ స్కాలర్‌షిప్‌కు క్రీడాకారుల ఎంపిక

కంచరపాలెం : ప్రతిభ స్కాలర్‌షిప్‌కు క్రీడాకారుల ఎంపికలో విశాఖకు చెందిన ఇద్దరు క్రీడా కారులు క్యారమ్స్ విబాగంలో ఎంపికైనట్లు ఆంద్ర రాష్ట్ర క్యారమ్స్ సంఘం అధ్యక్షుడు నీరజ్ కుమార్ సంపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆంద్ర ప్రదేశ్ క్యారమ్స్ అసోషియేషన్ తరపున ఎయిర్ పోర్ట్ అధారిటీ ఆఫ్ ఇండియా స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు క్రీడా ప్రతిభ స్కాలర్ షిప్ లకు 2018-19 సంవత్సరానికి ఇద్దరు క్రీడా కారులు ఎంపికయ్యారన్నారు. ఏ ఏ ఐ ఏటా అనేక క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరచిన వారికి రూ .12 వేలు నెలకు ఇవ్వడం జరుగుతోందన్నారు. అలాగే గత నెల వివిద క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరచిన కొంత మంది క్రీడా కారులను ఈమేరకు ఎంపిక చేసిందని తెలియజేశారు. ఎంపికైనవారిలో షేక్ హస్న సమీరా, షేక్ ఇలాహి ఉన్నారు.

## జర్నలిస్టుల గృహనిర్మాణానికి క్యాబినెట్ ఆమోదంపై ఏపీడబ్ల్యూజేఎఫ్ హర్షం

విశాఖపట్నం : అక్రిడేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులందరికీ గృహవసతి కల్పించేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడంపై ఏపీ డబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగరశాఖ అధ్యక్ష కార్యదర్శులు పి.నారాయణ్, అనూరాధ, ఏపీబ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఇరోతి ఈశ్వరరావు, విజయ్‌లు హర్షం ప్రకటించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని జర్నలిస్టులకు గృహవసతికై ఇప్పటికే ప్రభుత్వం వంద కోట్ల రూపాయలు కేటాయించిందని శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో సబ్సిడీని కూడా పెంచినట్లు తెలిపారు.

ఈ అవకాశాన్ని ప్రతీ జర్నలిస్టు వినియోగించుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడకు సమాచార, గృహ నిర్మాణ శాఖమంత్రి కాల్వ శ్రీనివాసులుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## 'బ్రాండిక్స్' మహిళాశక్తిపై ఆధారపడి నడిచే పరిశ్రమ

### బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి



అచ్యుతాపురం: బ్రాండిక్స్ పరిశ్రమ ప్రధానంగా మహిళలపై ఆధారపడి పనిచేసే సంస్థఅని, 90శాతం మహిళలకే ఉపాధి అవకాశాలు లభిస్తాయని బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి అన్నారు.

ఆయన రెండో షిఫ్ట్ విధులు ముగించుకుని తమ ఇళ్ళకు పూడిమడక మహిళ ఉద్యోగినులతో వెళ్తున్న బస్సులో వాళ్ళ గ్రామా నికి వెళ్ళారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు బ్రాండిక్స్‌లో ఉద్యో గంలో చేరిన తరువాత ఇంటికి దీపాలుగా వెలుగుతున్న మహిళలు తమ కుటుంబంతో వస్తున్న అభివృద్ధి, ఆనందం వాళ్ళ నవ్వుల్లో కనిపిస్తుందన్నారు. బ్రాండిక్స్ సంస్థ పట్ల, నా పట్ల ఉన్న అభి మానం, ఆత్మసంతృప్తి వాళ్ళ కళ్ళల్లో కనిపిస్తుం దన్నారు. బ్రాండిక్స్ పరిశ్రమలో 10శాతం మాత్రమే అర్హత వున్న యువకులకు ఏ ఊరి వారికైనా ఉపాధి కల్పిస్తామన్నారు.

## చెత్త బుట్టలు పంపిణీ



పరవాడ: పరవాడ మండలము వెన్నెలపాలెం గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమలో భాగంగా తడిపొడిచెత్తను సేకరించడానికి శుక్రవారము ప్రతిఇంటిక రెండుబుట్టలు చొప్పున చెత్తబుట్టలను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతులు మీదుగా పంపిణీ చేశారు. అనంతరము ఆయన మాట్లాడుతూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఇచ్చిన బుట్టలో చెత్తను వేసి చెత్త నుండి సంపద తయారుచేసే కేంద్రముకు తరిలించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసవరపు అప్పల నాయుడు, ఎంపిడిఒ కరుణకుమారి, పంచాయితీ విస్తారణాధికారి హేమసుందర్, మాదంశెట్టినీలబాబు, ఎంపిటిసి సన్యాశిరావు, మండల టీడీపీ అధ్యక్షులు బొండా సన్నిదేముడు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



గొలుగొండ : శుక్రవారం పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ అంబేద్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో 49 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వాటిని పరిశీలించి వివరాలను ఉన్నతాధికారులకు అందజేస్తున్నామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నామన్నారు. ఆయన వెంట వీఆర్వోలు స్థానికులు ఉన్నారు.

### మర్రిపాలెంలో

## రెండు రేషన్ డిపోల్లో విజిలెన్స్ దాడులు

### 10.4 టన్నుల పిడిఎస్ బియ్యంతో పాటుగా 260 కిలోల పంచదార వాహనాన్ని సీజ్ చేసిన అధికారులు



కంచరపాలెం: జీవీఎంసీ 40 వ వార్డు పరిది మర్రిపాలెం మస్జిద్ వీధి లో ఉన్న ప్రభుత్వ చౌక దుకాణం డిపో నంబర్ 66 , 70 లో శుక్రవారం ఉదయం విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అదికారులు దాడులు నిర్వహించారు . ఈమేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డిఎస్పి పి.ఎం .నాయుడు వివరాలు వెల్లడించారు . మర్రిపాలెం లో ప్రభుత్వ చౌక దుకాణం నిర్వహిస్తున్న రెండు డిపోల నిర్వహకుడు ఎస్.వి.ఎల్.ఎన్. మూర్తి అవకతవకలకు పాల్పడుతున్నాడన్న సమాచారం మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్పీ డి.కొటేశ్వరావు ఆదేశాల మేరకు డిపో లో తనిఖీలు చేపట్టా మని అన్నారు.

ఈ తనిఖీలలో డిపో లలో 7.4 టన్నుల బియ్యం , 260 కిలోల పంచదార అదనంగా ఉన్నట్లు గుర్తించిన అదికారులు అలాగే అనధికారికంగా జగిదీష్ అనే వ్యక్తి డిపోలో నిల్వవుంచిన మూడు టన్నుల బి.డి.ఎస్ బియ్యంతో పాటుగా ఒక బులేరో వాహనాన్ని సీజ్ చేశామన్నారు.

సీజ్ చేసిన పంచదార, పి .డి.ఎస్ బియాన్ని పౌర సరపరల శాఖ అధి కారులకు అప్పగించమని అన్నారు.

డిపో డీలర్ ఎస్.వి.ఎల్.ఎన్ మూర్తి పై అదే విదంగా డిపోలో అనధికారికంగా పి.డి.ఎస్ బియాన్ని నిల్వ వుంచిన జగదీష్ పై 6 ఎ కేసు నమోదు చేశామన్నారు..

ఈ దాడుల్లో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ సి.ఐ నారీమణి, ఎస్ఐ లు రమేష్, డి.ఎల్.ఎన్ రాజు సివిల్ సప్లయ్ ఆర్ఐలు బారతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శాఖలో కాంట్రాక్ట్ పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

విజయనగరం: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అమలు జరుపుతున్న మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ఒప్పంద ప్రాతిపదికన అయిదు పోస్టులలో నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడునన్నదని డి.ఎం.హెచ్.ఓ అధికారి తెలిపారు. కన్సెకేసు రిజస్టరీ సహాయకుని పోస్టులకు దర ఖాస్తులు కోరుచున్నారు. అభ్యర్థులు జూలై 12వ తదేఈ సాయంత్రం 5 గంటలోగా దరఖాస్తులు సమర్పించాలని ఒక ప్రకటనలో కోరారు.

ఎస్.ఎల్.నెం.130/2018/ సీ.స.
తేదీ: 04/07/18

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం
విశాఖపట్నం

### పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ గంటి నారాయణరావు తండ్రి రామారావు గారు ఈ క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణము |
|---|---|---|
| మాధవదార | 30/2A | హె.0.0320 (చ.మీటర్లు) |

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినముల లోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

సం. సి.చంద్రశేఖర్ రెడ్డి/-
జిల్లా జాయింట్ కలెక్టర్ తరపున
మరియు కాంపిటెంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్
విశాఖపట్నం

### ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు

## నాణ్యమైన విద్యను అందించాలి

### ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు



విశాఖపట్నం : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉత్తరనియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు పేర్కొన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 37 వ వార్డు పరిధి అంబేద్కర్ ఎస్టేట్స్ కొండవాలు ప్రాంతంలో 19 లక్షల వ్యయంతో నిర్మించనున్న మెట్లు, సి.సి రోడ్ల నిర్మాణపనులకు శుక్రవారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. కోలనీలో ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. ఈ మేరకు స్థానికంగా ఉన్న రాంజీ ఎస్టేట్ జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులకు విద్య బోధనా ఏ విధంగా అందిస్తున్నారు, పాఠశాలలో మౌలిక వస తులు ఏవిదంగా వున్నాయన్న విషయాన్ని నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఈసందర్బంగా ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిదంగా పాఠశాలలో ఉన్న మెట్ల మార్గంలో రైలింగ్ ఏర్పాటు చేయాలని జీవీఎంసీ అదికారులకు అదేశించారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఈఈ నర్సింహారావు, ఎఈ వెంకటలక్ష్మి , బిజేపి నగర ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివకుమార్ వార్డు కార్యదర్శి హరినాద్ పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## వర్తక సంఘ భవనం స్థలానికై వినతి



అచ్యుతాపురం: వర్తక సంఘం సమావేశాలు నిర్వహించుకొనుటకు మండల కేంద్రమైన అచ్యుతాపురంలో వర్తక సంఘ భవనం నిర్మించుకొనుటకు అవసరమైన స్థలాన్ని ఇప్పించాలని మండల వర్తక సంఘం అధ్యక్షులు మడక చిన్న అన్నారు. శుక్రవారం వర్తక సంఘ భవనంనకు స్థలం కేటాయించాలని ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్‌కు వర్తక సంఘ సభ్యులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్తక సంఘంలో 40మంది సభ్యులు ఉన్నారని, ఏవైనా సమావేశాలు నిర్వహించాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని అందువలన ఎంపీపీని కలిసి తమ సమస్యలు చెప్పుకున్నామని దానికి ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.

# ఘనంగా బాబూజగ్జీవన్‌రామ్ వర్ధంతి



యానాం : భారత ఉపప్రధాన మంత్రి దివంగత నేత బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం స్థానిక పెర్రి రోడ్డులోని, భీమ్‌నగర్ ఎట్టిగట్టు రోడ్డు మార్గంలో జగ్జీనన్‌రామ్ కాంస్యవిగ్రహాలకు పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరావు, విద్యాశాఖ అధికారి కాలేసాయినాథ్, సిఐ గిడ్ల సత్యనారాయణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సమాచారశాఖ అధికారి కాళ్ల సత్యనారాయణ, ఎ నారద, ఎర్రగుంట వెంకటేశ్వరరావు, మోకా బాబూరావు, కె. ప్రసాద్, అబులు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 27వ తేదీ చంద్రగ్రహణం సందర్భంగా మద్యాహ్నం శ్రీ సత్యదేవుని ఆలయం మూసివేత

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో శ్రీ విళంబినామ సంవత్సరం ఆషాడ పూర్ణిమ శుక్రవారం ది.27-7-2018 రాత్రి గం.11-54 ని.లకు చంద్రగ్రహణం ప్రారంభం కాబడి రాత్రి గం.3-49 ని.లకు పూర్తి అగును. కావున శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి అన్నవరం ఆలయంలో సర్వదర్శనములు ది.27-7-2018 మద్యాహ్నం 2-00 గంటల వరకు శ్రీ స్వామివారి సర్వ దర్శనములు పూర్తిచేసి నిలుపుదల చేయబడును. మరుసటి రోజు సంపోక్షణ అనంతరం అనగా ది.28-7-2018 ఉదయం 8-00 గంటల నుండి శ్రీ స్వామివారి సర్వ దర్శనములు ప్రారంభించ బడును. శ్రీ స్వామివారి వ్రతములు,పూజలు టిక్కెట్లు ది.27-7-2018 మద్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే విక్రయించబడును.ది.28-7-2018 ఉదయం 8-00 గంటల నుండి వ్రతములు, పూజలు, ప్రసాదాల టిక్కెట్లు విక్రయములు జరుపబడును. కావున భక్తులు, గ్రామస్థులు గమనించవలెనని ఆలయ కార్య నిర్వహణాధికారి ఎమ్.జితేంద్ర కోరడమైనది.

## ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హెూమం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందు కొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో ఘనంగా చండీ హెూమం నిర్వహించారు.ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా, పుణ్యవచనం అమ్మ వారికి మూల, మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు. 11గం.లకు పూర్ణహుతి గావించారు. పూజా కార్యక్రమాలను ప్రధాన అర్చకులు ముత్య. సత్య నారాయణ, చామర్తి. కన్న బాబు తదితరులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఎమ్. జితేంద్ర, దేవస్థానం పాలక మండలి సభ్యులు కొత్త.వెంకటేశ్వర రావు (కొండ బాబు),టెంపుల్ పుల్ ఇన్ స్పెక్టర్ పోల్నాటి. లక్ష్మీ నారాయణ, ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్ధ, ప్రసాదాలు అందజేసారు.

## అత్యుత్తమ విద్యకు చిరునామా 'గీతా విద్యాలయ'

అమలాపురం : అత్యున్నత విద్యే ప్రధాన లక్ష్యంగా అత్యుత్తమ ఫలితాల సాధనలో శిఖరంగా విద్యార్ధి సమగ్ర వికాసానికి తోడ్పడుతూ విద్యా ప్రణాళికతో ప్రతి విద్యార్ధి భవిష్యత్తును క్రమబద్ధంగా తీర్చిదిద్దుతూ తల్లి దండ్రుల ఆకాంక్షను నెరవేర్చుతూ అవిరళంగా కృషిచేస్తూ విద్యార్థినీ విద్యార్థులకు అత్యుత్తమ విద్యనందిస్తుంది 'గీతా విద్యాలయ'. ఐఐటి & ఇ-టెక్నో బేస్డ్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ గారపాటివీధి, అమలాపురంలో ప్రభుత్వంచే గుర్తింపుపొందిన విద్యాసంస్థ. ప్రశాంతమైన వాతావరణంలో, సురక్షితమైన ప్రదేశంలో సొంత ప్రాంగణం కలిగిన విద్యాసంస్థ. అత్యంత అనుభవం అంకితభావం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన. విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ. విలువలతో కూడిన విద్యాబోధన. మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలింపియాడ్ మరియు ఇతర పోటీల్లో పాల్గొనేందుకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, ఇంగ్లీషు భాషా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక క్లాసులు, అన్ని తరగతుల వారికి కంప్యూటర్ శిక్షణ, ఆటస్థలం, క్రీడలు మరియు వ్యాయామ శిక్షణకు సువిశాలమైన స్థలం, లైబ్రరీ మరియు సైన్స్ ల్యాబ్ ఈ విద్యాలయం యొక్క ప్రత్యేకతలు. ప్రతీ సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో పదికి పది గ్రేడ్ పాయింట్లు సాధిస్తూ 100 శాతం అత్యుత్తమ ఫలితాలతో విజయకేతనం ఎగురవేస్తుంది 'గీతా విద్యాలయ'. స్కూల్ బస్సు సౌకర్యం కలదని, ఎస్ఎస్‌సి 2018లో 10కి10 జిపిఎ, 100 శాతం ఉత్తీర్ణత, 74 ఏ1 గ్రేడ్‌లతో 'గీతా విద్యాలయ' విజయకేతనం ఎగురవేసిందని ప్రిన్సిపల్ వి.విజయలక్ష్మి తెలిపారు.

## మలేరియాతో గిరిజన బాలిక మృతి

కాకినాడ: తూర్పు గోదావరి జిల్లా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మలేరియాతో భాధపఢుతూ గిరిజన బాలిక మృతి చెందింది అడ్డ తీగల మండలం దుచ్చర్తీ గ్రామానికి చెందిన వీరబోయిన థివ్యంక (2) మలేరియాతో కాకినాడ జి జి హెచ్ లో చేరింది అప్పటికే ఆమె రంపచోడవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందగా మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలించాలని వైద్యులు సిఫార్సు చేశారు అప్పటికే బాలిక అపస్మారక స్థితికి చేరుకుంది.

## సెంటాక్ ర్యాంకుల జాబితా విడుదల

యానాం : పుదుచ్చేరిలోని సెంటర్లైజడ్ ఎడ్మిషన్ కమిటీ ద్వారా వివిధ వృత్తి విద్యా కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తు చేసిన అభ్యార్థుల ర్యాంకుల జాబితా గురువారం విడుదలఅయ్యింది. బిడిఎస్ వెంటర్నరీ నర్సింగ్ తదితర కోర్సుల జాబితాను అభ్యర్థుల మార్కుల ప్రాతిపదికన విడుదల చేసామని కోఆర్డినేటర్ పిటి రుద్రగౌడ్ తెలిపారు. ఎంబిబిఎస్ దరఖాస్తు దారుల జాబితా విడుదలచేశామని అభ్యర్థులు ర్యాంకుల వారీగా తాము చేరాలనుకొనే ప్రాధాన్యత వివరాలను శుక్రవారం లోపు సెంటాక్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. పూర్తి సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచామని ఆయన తెలిపారు.

## నూతన కార్యవర్గం ఎంపిక

యానాం: యానాం లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం స్థానిక కామిశెట్టివారి వీధిలో ఈ నెల 7న గీతాభవన్‌లో ప్రమాణస్వీకారం చేయనున్నట్లు క్లబ్ ప్రతినిధి కంచెర్ల వీరరాజు తెలిపారు. కొత్త కమిటీ అధ్యక్షుడుగా ముమ్మిడి వీరనాగ ప్రసాద్, కార్యదర్శిగా పి వెంకటరమణ శర్మ, కోశాధికారిగా వంకాయల నరేంద్ర, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి యానాం లయన్స్ క్లబ్ ఫౌండర్, పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ముఖ్యఅతిధిగా హాజరవుతారన్నారు.

## తోట నరశింహం జన్మదిన వేడుకలు



పెద్దాపురం: కాకినాడ పార్లమెంట్ సభ్యులు తోటనరశింహం 56వ జన్మదిన వేడుకలు వీరవరం గ్రామంలో శుక్రవారం ఘనంగా జరిగినవి. ఈ వేడుకలలో పార్టీనాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, అధికసంఖ్యల పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పెద్దాపురం డిఎస్‌పి సిహెచ్ రామారావు, తదితర పోలీసు అధికారులు సిబ్బంది ఈ వేడుకలలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

తాళ్లరేవు: ప్రభుత్వం పాఠశాలలోని చదువుకుంటున్న విద్యార్థులకు నోట్‌పుస్తకాలు ఎంఇఒ ఎ. మంగయ్యమ్మ పంపిణీచేశారు. మండలంలోని పి. మల్లవరం పంచాయతీ పరిధిలోని గ్రాంటు ప్రాథమిక పాఠశాలలో విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షుడు వడ్డీ ఏండుకొండలు 35 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, విద్యా సామగ్రి సమకూర్చగా పంపీణీచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కాశి రవింద్ర, సర్పంచ్ కుడుపూడి శివన్నారాయణ, దూళిపూడి బాబి, ఉపాధ్యాయులు కె. కృష్ణవేణి, గణేష్, వి. నాగేశ్వరరావు, పి. వీరనాగు, ఆర్. మానస గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సాగునీటి పంపిణీపై సమీక్ష కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కాకినాడ: జిల్లాలో ఖరీఫ్ సీజన్కు గోదావరి మరియు ఇతర వనరుల నుండి సాగునీటి పంపిణీని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులతో కలెక్టరేట్లో సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ సీజన్కు నిర్ణీత ఆయకట్టుకు సాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు ఏలేరు రిజర్వాయర్ కాలువల పరిధిలోని సబ్ చానల్స్ అన్నింటికీ నీటిని విడుదల చేయాలని ఆదేశించారు పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నుండిఏలేరు రిజర్వాయర్‌కు నీటి సరఫరాను కూడా కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ ఎస్ ఇ యన్ కృష్ణారావు మాట్లాడుతూ ఏలేరు రిజర్వాయర్ పూర్తిస్థాయిలో పని చేయడానికి 24 టీఎంసీల నీరు అవసరమని ప్రస్తుతం5 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని పూర్తిస్థాయిలో నీటిని సరఫరా చేయడానికి 5 నుండి 6 నెలల సమయం పడుతుందన్నారు సబ్ చానల్స్‌కు వంతులవారీగా నీటిని విడుదల చేయాలని విడుదల చేస్తామన్నారు జిల్లాలో పుష్కర తొర్రి గడ్డ ప్రాజెక్టులకు నిర్ణీత సమయంలోనే 15 నుండి నీటిని విడుదల చేయాలని కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లాలో జాయింట్ డైరెక్టర్ కె ఎస్ వి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే 70శాతం నారుమల్లు వేయడం జరిగిందని 2108 హెక్టార్లలో నాట్లు వేయడం జరిగిందని తెలిపారు అన్ని మండలలో సరాసరి 3.40. మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది అన్నారు ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మల్లికార్జున ఇరిగేషన్ యస్ ఇ ఎన్ కృష్ణారావు వ్యవసాయశాఖ జెడి కె.ఎస్.ప్రసాద్ పశుసంవర్ధక శాఖ జెడి శివాజీ జిల్లా పంచాయతీ అధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాధికారతకై ఉద్యమించాలి



విశాఖపట్నం :సమాజంలో సగభాగమున్న మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్న నేటికి ద్విజాతి పౌరులుగానే చూడబడుతున్నారని అన్ని రంగాలలో వివక్షత కొనసాగుతుందనీ మహిళలు సామాజిక, ఆర్ధిక, రాజకీయ,సాంస్కృతిక రంగాలలో సమాన ప్రాతినిత్యం కోసం ఉద్యమించాలని మహిళా నేతలు పిలుపు నిచ్చారు. నేడు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య విశాఖజిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ''నేటి సమాజంలో మహిళల స్థితిగతులు' అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిధిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి పెన్మెత్స దుర్గాభవాని మాట్లాడుతూ నేడు మహిళలపై ఇంటాబైటా హింస పెరుగుతుందనీ, ముక్కపచ్చలారని చిన్నారి బాలబాలికలు అత్యాచారాలకు, లైంగిక వేధింపులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.చట్టాలు సక్రమంగా అమలుచేసేలా పోరాటాలు చేయాలన్నారు. ప్రముఖ రచయిత్రి శ్రీమతి మల్లేశ్వరా మాట్లాడుతూ, సమాజంలో పురుషాధిక్యత బావజాలం కన్పిస్తున్నదనీ మహిళాభ్యుదయం కోసం పోరాటం చేసినవారు ప్రథమంగా పురుషులేనని, నేటితరం వారు వారిని ఆదర్శంగా తీసుకొని మహిళలకు సహకారం అందించాలన్నారు. ప్రముఖ న్యాయవాది జహరాబేగం మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో మహిళలకు సంబంధించిన చట్టాలు సక్రమంగా అమలకు నోచుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు విమలమ్మ అధ్యక్షత వహించారు. సుబ్బలక్ష్మీ, పరమేశ్వరీలు పాల్గొన్నారు. నగర కార్యదర్శి శ్రీమతి బేగం వక్తలను వేదికపైకి ఆహ్వానించారు.

## సారాలేని రాష్ట్రమే ప్రభుత్వధ్యేయం

పెద్దాపురం: తూర్పుగోదావరి జిల్లాలో నాటు సారా, బెల్టుషాపులు నిర్మూలించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగప్రభుకుమార్ తెలిపారు. పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిశీలనకు వచ్చిన ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చే విధంగా కాకినాడ యూనిట్లో 33 బెల్టు షాపులు సస్పెండ్ చేయడం జరిగినదని ఒక్కొక్క షాపుకు రూ. 2 లక్షలు పెనాల్టి విధించడం జరిగిందని తెలిపారు. జిల్లా జగ్గంపేట, రంగంపేటలో పిడి యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎంత కఠిన చర్యలు చేపట్టిన పూర్తిగా అరికట్టడానికి సమయం పడుతుందని, ప్రతి మండలానికి ఒక ఎక్సైజ్ స్టేషన్ ఉంటే నూరుశాతం ప్రభుత్వం ధ్యేయం నేరవేర్చడానకి అవకాశం కలుగుతుందని ప్రభుకుమార్ అన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సిఐ నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగి ముగిసిన శ్రీనివాసుని కల్యాణోత్సవాలు



విశాఖపట్నం: విశాఖదక్షణం. 25వ వార్డు, పోర్టు శృంగమణి పర్వతంపై వేంచేసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణ మహెూత్సవారలు ఘనంగా ముగిసాయి. ఈ నెల 7 వ తేదీన 12 గంటల నుంచి శ్రీనివాసుని కల్యాణవిందు మహెూత్సవాన్ని వైభవంగా జరపనున్నారు. భక్తకోటి తరలివచ్చి విందు స్వీకరించాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ విజ్ఞప్తిచేశారు. ఈ విందు స్వీకరిస్తే కోటి జన్మల పుణ్యఫలం లభిస్తోందని భక్తుల విశ్వాసం.

## నేడు డాల్ఫిన్ గార్డెన్ రెస్టారెంట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



కాకినాడ : డాల్ఫిన్ గార్డెన్ రెస్టారెంట్ 11వ వార్షికోత్సవం సందర్భంగా పలు సేవాకార్యక్రమాలు చేపట్టనున్నట్లు డాల్ఫిన్ గార్డెన్ ప్రొప్రైటర్ బదిరెడ్డి వెంకన్న తెలిపారు. జూలై7తమ రెస్టారెంట్ ప్రారంభించిన రోజని ఈరోజున ప్రతీ ఏటా సేవాకార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగావంద బిల్డింగ్ సెంటర్‌లో గల తమ రెస్టారెంట్ నందు ఉదయం 9గంటలనుండి రక్తదాన శిబిరం మరియు విద్యార్థులకు స్యూల్ బ్యాగ్‌లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సరోసజీదేవి స్కిన్ హస్పిటల్ అధినేత మరియు శారదా పీఠం కాకినాడ,విశాఖపట్టణం అధ్యక్షులు డా.యరమాటి సత్యనారాయణ,ప్రత్యేక ఆహ్వానితులుగా కాకినాడ శారదా పీఠం కన్వీనర్ మరియు సీనియర్ జర్నలిస్టు కవి స్వాతి ప్రసాద్ హాజరవుతారన్నారు.ప్రతిఒక్కరూ విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెంకన్న కోరారు.

# పుదుచ్చేరిలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పర్యటన

## స్వాగతం పలికిన నాయకులు, అధికారులు




యానాం: భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గురువారం కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో పర్యటించారు. ఉపరాష్ట్రపతి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి తొలిసారి పుదుచ్చేరి రావడం జరిగింది. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో పుదుచ్చేరి వచ్చిన అయనను ఎయిర్‌పోర్టులో పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి, ముఖ్యమంత్రి వి. నారాయణసామి, మంత్రులు నమశ్శివాయన్, మల్లాడి క్రిష్ణారావు, కందసామి, షాజహన్, కమల్‌కన్నన్‌లతోపాటు మాజీ ముఖ్యమంత్రి రంగసామి, ఎడిఎంకె ఎమ్మెల్యేలు తదితరులు పూలమాలలతో స్వాగతం పలికారు. పుదుచ్చేరిలో జరిగే ఓ కార్యక్రమంలో యూనివర్శిటీ ఛాన్సలర్‌గా ఆయన పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన దేశ సమైక్యతలో యువత పాత్రపై ప్రసంగించడం జరిగింది. అనంతరం గవర్నర్ కార్యాలయానికి వెళ్ళి తిరిగి పయనమయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రభుత్వం, పోలీసులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. పుదుచ్చేరిలో గవర్నర్



వ్యవహార తీరుపై మంత్రివర్గ సభ్యులు నిరసన




తెలిపారు. కాలైపేటో ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు గవర్నర్ పేరు మినహ స్టేజ్‌పై ఆశీనులైన వారిని అందరి పేర్లు ప్రస్తావించడం తీవ్ర చర్చకు దారి తీసింది. అదే విధంగా రాజ్‌నివాస్‌లో ఉపరాష్ట్రపతికి ఇచ్చే విందులో సిఎం మినహా మంత్రి వర్గ సభ్యులందరు గైర్హాజరై తమ విబేధాలను ఉపరాష్ట్రపతికి తెలిసేలా నిరసన వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పుదుచ్చేరికి వర్తించదంటూ ట్విటర్‌కు మంత్రివర్గ సభ్యులు మరోమారు నిరసనను ఈ విధంగా వ్యక్తంచేశారు.

### వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో

## ఘనంగా బాబు జగజ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు



విశాఖపట్నం: బాబు జగజ్జీవన్‌రామ్ వర్ధంతిని వై.యస్.ఆర్. స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంధ్రాయూనివర్శిటీలో నిర్వహించడం జరిగింది. అనంతరం వై.యస్.ఆర్.స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి.కాంతారావు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ తొలి దళిత ఉపప్రధానిగా పనిచేశారు. పీడితుల, దళితుల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక హక్కుల కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడారు అన్నారు. ఆయన బీహార్‌లో 1908వ సం॥లో జన్మించారు. 1986 జూలై 6న మరణించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు, రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్‌బాబు, విద్యార్థి నాయకులు కళ్యాణ్, జగదీష్, ప్రసాద్, జోజీ, బాబు, రంజిత్, మారుతీ, లీలాకృష్ణ, అనిల్, సూర్య, రాజశేఖర్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎపీకి కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేయడాన్ని ఖండిస్తూ

## వామపక్ష పార్టీల నిరసన





విశాఖపట్నం : ఎపీకి ప్రత్యేక హోదా ఇవ్వలేమని, విభజన చట్టంలోని అంశాలు నెరవేర్చలేమంటూ కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడాన్ని ఖండిస్తూ ఈరోజు జివిఎంసి గాంధీ విగ్రహంవద్ద నుండి గురజడ అప్పరావు విగ్రహం వరకు నిరసన ర్యాలి కార్యక్రమము వామపక్ష పార్టీలు అద్వర్యంలో జరిగింది.

మరోసారి కేంద్ర ప్రభుత్వం దుష్ట వైఖరి బహిర్గతమైంది. గత 4 ఏళ్లుగా నరేంద్రమోడీ ప్రభుత్వం ఎపిని మోసం చేస్తూనే ఉంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పదే పదే అన్యాయం చేస్తున్నది. ఇప్పుడు సుప్రీంకోర్టులో ఎపీకి ప్రత్యేక హోదా ఇవ్వబోమని మరోమారు అఫిడవిట్ దాఖలు ద్వార స్పష్టం చేసింది. విభజన చట్టంలోని అంశాలు అమలు చేసేసామంటూ బూటకపు అఫిడవిట్ దాఖలు చేసింది. రాష్ట్ర విభజన బిల్లు పార్లమెంటులో ఆమోదించే సందర్భంలో ఎపికి 5 సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్లమెంటు లోచెప్పడం జరిగింది. నాడు పార్లమెంటులో బిజెపి 10 ఏళ్లు ప్రత్యేక హోదా కావాలని డిమాండ్ చేసింది. తర్వాత అధికారంలోకి వస్తే అమలు చేస్తామని, ప్రత్యేకహోద కల్పిస్తామని ఎపి బిజెపి తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచింది. ఎన్నికల తదుపరి మాట తప్పింది. విభజన చట్టంలోని అంశాలు పూర్తిగా నెరవేర్చలేదు. రాష్ట్రానికి లోటు బడ్జెట్ 16 వేల కోట్లుగా కాగ్ నిర్ధారించినా, 4117 కోట్ల రూపాయలు మాత్రమే ఇవ్వాల్సి ఉందని అఫిడవిట్‌లో పేర్కొన్నది. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికై జిల్లాకు రు.50 కోట్ల చొప్పున ఇప్పటివరకు 1050 కోట్లు మాత్రమే విదిల్చింది. ఇటీవల 350 కోట్లు ఇచ్చినట్లే ఇచ్చి వెనక్కి తీసుకున్న విషయాన్ని కేంద్రం అఫిడవిట్‌లో దాచిపెట్టింది. విశాఖ రైల్వేజోన్ విషయం ప్రస్తావించలేదు. కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఇప్పటికే తిరస్కరించి ప్రజల ఆగ్రహానికి గురైంది. జాతీయ విద్యాసంస్థలు ప్రారంబించామని, గిరిజనవిశ్వ విద్యాలయం,సెంట్రల్ విశ్వవిద్యాలయంకోసం స్థలపరిశీలన జరుగుతుందనడంలో నే ఆంధ్రా పై ఏంత నిర్లక్ష్యం ఉందో అర్ధమవుతుంది. మరోప్రక్క 4 ఏళ్ల కాలం పూర్తయినప్పటికీ విభజన చట్టంలోని అంశాలు అమలు ఇంకా ప్రతిపాదనల దశలోనే ఉన్నాయని తెలపడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలకు అద్దం పడుతోంది.

కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిన తర్వాత కూడ రాష్ట్రంలో ఉన్నా తెలుగుదేశ ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దుర్మాగం, ఇది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వలు గత 4ఎళ్ళుగా ఆంద్రారాష్ట్ర ప్రజలకు చేస్తున్న మోసాలు తేటతెల్లమవుతున్నాయి.

ఈ కర్యాక్రామములోసిపిఐ(యం) రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు కా॥సిహెచ్ నర్సింగరావు,సిపిఐ విశాఖ జిల్లాకార్యదర్శి బి వెంకటరమణ, నగరకార్యదర్శి ఎం పైడిరాజు,సిపిఎం నగరకార్యదర్శివర్గసభ్యులు ఆర్‌కేఎస్‌వి కుమార్,ఎంసిపిఐ(యు) నయకులు శంకరరావు,లోక్‌సత్త నుండి మూర్తిగారు,అంద్రచైతన్యపార్టీ నుండి కె రామునాయుడు మొ॥నాయకులు ప్రసంగించారు.

# టీడీపీ దాడులకు ప్రజలే సమాధానం చెబుతారు : కృష్ణంరాజు



అమరావతి: ఏపీలో టీడీపీ భౌతికదాడులకు దిగుతోందని మండిపడ్డారు కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నేత కృష్ణం రాజు. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తున్న టీడీపీకి సమయం వచ్చినప్పుడు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ ప్రతివారం ఐదు ప్రశ్నలు అడుగుతున్నా.. వాటికి పొంతనలేకుండా సమాధానమిస్తూ టీడీపీ నేతలు... ప్రజలను గందరగోళపరుస్తున్నారన్నారు. కన్నా లక్ష్మీనారాయణపై చెప్పులు వేసి రౌడీయిజం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు అసహ్యించుకునేలా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ప్రజలు మెచ్చుకొనేలా మంచిప నులు చేయాలని సూచించారు.

మరోవైపు పంటలకు మద్దతుధర ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వరి పంటకు 200 మద్దతు ధర ప్రకటించటం వల్ల ఎకరాకు కనీసం 6 వేల నుంచి 8 వేల లాభం రైతుకు చేకూరుతుందన్నారు. జులై మొదటివారంలో మద్దతు ధర ప్రకటించటంతో రైతులకు, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉపశమనం లభిస్తుందని.. పంట కొనుగోలు భారం రాష్ట్ర ప్రభుత్వం మీద పడకుండా కేంద్రం ముందు జాగ్రత్త చర్యలు తీసుకుందన్నారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేయటమే బీజేపీ లక్ష్యం అని కృష్ణంరాజు చెప్పారు.

పంటలకు మద్దతు ధర ప్రకటించటం పట్ల మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు. 33 ఏళ్లలో ఇంత పెద్ద మొత్తంలో మద్దతు ధర పెరగలేదని.. బీజేపీ రైతు పక్షపాతి అనడానికి ఇదే నిదర్శనమన్నారు.

# అడ్డం తిరిగిన లెఫ్టినెంట్ గవర్నర్... కేజ్రీవాల్ నిప్పులు

న్యూఢిల్లీ: ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు బుధవారం స్పష్టమైన తీర్పునిచ్చినప్పటికీ 'సర్వీసుల' విషయంలో పడిన పీటముడి ఇంకా వీడలేదు. అత్యున్నత న్యాయస్థానం తీర్పుతో ఐఏఎస్‌ల నియామకాలు, బదిలీలకు సంబంధించిన విషయాలు తమ అధీనంలోకే వస్తాయని ఢిల్లీ సర్కార్ గురువారం ఉత్తర్వు వెలువరించింది. ఈ నేపథ్యంలో లెఫ్టినెంట్ గవర్నర్‌ను అనిల్ బైజల్‌ను కేజ్రీవాల్ శుక్రవారం కలుసుకున్నారు. అనంతరం మీడియాతో కేజ్రీవాల్ మాట్లాడుతూ, ఎల్జీ వైఖరిపై మండిపడ్డారు. నియామకాలు, బదలీలకు సంబంధించిన వ్యవహారంపై సుప్రీంకోర్టు తీర్పునకు కట్టుబడి ఉండేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ నిరాకరిస్తున్నారని కేజ్రీవాల్ మీడియాకు తెలిపారు. 'సుప్రీంకోర్టు తీర్పు తరువాతైనా ప్రభుత్వం చురుకుగా పనిచేసేందుకు మార్గం సుగమమవుతుందని ఆశించాం. అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలన్నింటినీ ఎల్జీ అంగీకరిస్తున్నారు. అయితే సర్వీసుల విషయంలో మాత్రం ఆయన ఏకీభవించడం లేదు' అని కేజ్రీవాల్ తెలిపారు.

'కేంద్ర హోం మంత్రిత్వ శాఖతో (ఎంహెచ్‌ఏ)తో ఈ విషయాన్ని ప్రస్తావించానని, సర్వీసులకు సంబంధించిన అధికారం ఎల్జీకే ఉందనే ఒక ఉత్తర్వు తనకు అందిందని లెఫ్టినెంట్ గవర్నర్ నాతో చెప్పారు. వారు చెబుతున్న కారణమల్లా ఒకటే. 2015 నోటిఫికేషన్‌ను సుప్రీంకోర్టు రద్దు చేయలేదని చెబుతున్నారు. అయితే కోర్టు తాజా తీర్పుతో గత ఉత్తర్వు ఆటోమోటిక్‌గా రద్దయినట్టేనని మేము ఆయనకు చెప్పాం. అయితే ఎల్జీ మాత్రం తాను ఎంహెచ్‌ఏ మాటే వింటానని అంటున్నారు' అని కేజ్రీవాల్ మీడియాకు తెలిపారు.

# శ్రీలంక క్రికెట్ అభిమానులకు బ్యాడ్ న్యూస్

కొలంబో: గత కొంతకాలంగా సమస్యలతో సతమతమవుతున్న శ్రీలంక క్రికెట్ ఇంకా తేరుకోలేకపోతోంది. తాజాగా ఆ దేశ క్రికెట్ అభిమానులకు బోర్డు మరో చేదు వార్త చెప్పింది. అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న లంకన్ ప్రీమియర్ లీగ్ (ఎల్‌పీఎల్)ను మరోమారు వాయిదా వేసినట్టు తెలిసింది. శ్రీలంక బోర్డు (ఎస్ఎల్‌సీ) అధికారికంగా ఈ విషయమై ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయలేదు. అయితే, ఎల్‌పీఎల్ టోర్నమెంట్ డైరెక్టర్ రస్సెల్ ఆర్నాల్డ్ మాత్రం టోర్నమెంట్ వాయిదా పడినట్టు ట్వీట్ చేశాడు. భారత్‌లో ఐపీఎల్‌కు విశేష ఆదరణ లభిస్తుండడంతో తమ దేశంలోనూ ఫ్రాంచైజీ ఆధారిత టీ20 టోర్నమెంట్‌ను నిర్వహించాలని బోర్డు నిర్ణయించింది. అయితే, వివిధ కారణాలతో పట్టాలెక్కించడంలో విఫలమవుతోంది.

# క్షేమంగా 1200మంది యాత్రికుల తరలింపు




కాఠ్‌మాండూ: మానస సరోవర్ యాత్రకు వెళ్లి నేపాల్‌లో చిక్కుకున్న భారతీయ యాత్రికులను సురక్షితంగా స్వస్థలాలకు తరలించేందుకు భారత ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. నేపాల్‌లోని పర్వత ప్రాంతమైన సిమికోట్‌లో చిక్కుకుపోయిన దాదాపు 1200 మంది భారతీయు యాత్రికులను సురక్షితంగా తరలించామని భారత రాయబార కార్యాలయ అధికారులు వెల్లడించారు. మరో పర్వత ప్రాంతమైన హిల్సాతోపాటు, తిరుగు ప్రయాణంలో టిబెట్‌లో చిక్కుకున్న యాత్రికుల తరలింపు కొనసాగుతోందని తెలిపారు. సిమికోట్ నుంచి తరలించిన వారిని నేపాల్‌గంజ్, సుర్‌ఖేత్ ప్రాంతాలకు తరలించారు. ఈ రెండు నగరాలూ భారత సరిహద్దుకు దగ్గరలో ఉంటాయి. ఇక్కడ మౌలిక సదుపాయాలు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో భారత్‌కు రావచ్చు. హిల్సా, సిమికోట్‌లు పర్వత ప్రాంతాలు. అక్కడి నుంచి హెలికాప్టర్లు, విమానాల ద్వారానే రాకపోకలు జరుగుతాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో హెలికాప్టర్లు నడిచే పరిస్థితి లేక యాత్రికులు ఆ ప్రాంతాల్లో చిక్కుకుపోయారు.

ఈరోజు వరకు తీవ్రంగా కృషి చేసి 1225 మందిని సిమికోట్ నుంచి విమానాలు, హెలికాప్టర్ల ద్వారా నేపాల్‌గంజ్, సుర్‌ఖేత్‌లకు తరలించాం. సుర్‌ఖేత్‌కు తరలించిన ప్రయాణికులకు నేపాల్‌గంజ్ వరకు బస్సు సదుపాయం ఏర్పాటు చేశాం అని భారత ఎంబసీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. దాదాపు 675 మందిని వాయు మార్గంలో హిల్సా నుంచి సిమికోట్ చేరవేసినట్లు చెప్పారు. యాత్రికుల తరలింపు కోసం దాదాపు 74 కమర్షియల్ విమానాలు పనిచేస్తుండగా ఎంబసీ ప్రైవేటు చాపర్లతో పాటు నేపాల్ ఆర్మీ హెలికాప్టర్ల సాయం కూడా తీసుకుంటోందని తెలిపారు. నేపాల్‌గంజ్ చేరిన ప్రయాణికులు భారత్‌కు బయలుదేరినట్లు చెప్పారు.

# అమాయకులపై దాడుల గురించి మాట్లాడరేం?

## మోదీని ప్రశ్నించిన కపిల్ సిబల్



న్యూఢిల్లీ : పాలకులు మౌనం వహిస్తే పాలన అస్తవ్యస్తంగా సాగుతుందనడానికి మోదీ ప్రభుత్వం నిలువెత్తు నిదర్శనమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కపిల్ సిబల్ అన్నారు. దేశంలో అమాయకులను విచక్షణా రహితంగా దాడి చేసి చంపేయడంపై ప్రధాని నోరు మెదపడంలేదని ఆయన ఆరోపించారు. 2014 నుంచి ఇప్పటివరకు మన్‌కీ బాత్ కార్యక్రమంలో ద్వేషపూరితమైన ఈ దాడుల గురించి మీరు మాట్లాడలేదెందుకు? అంటూ కపిల్ ట్విట్టర్ వేదికగా మోదీని ప్రశ్నించారు. 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో ఎన్నడూ లేని విధంగా దాడి చేసి చంపేసిన కేసులు నెలకి 28కి తక్కువ కాకుండా నమోదవుతున్నాయని ఆయన అన్నారు. మనుషులు ఒకరిపై ఒకరు ద్వేషం పెంచుకొనేందుకు ఆస్కారమిచ్చే పరిస్థితులు భారత్‌లో ఉన్నాయని, వాటి కారణంగానే కావాలని పుట్టించే పుకార్లకు అల్లరి మూకలు రెచ్చిపోతున్నాయని తెలిపారు. వారు చేసే సామూహిక దాడుల్లో అమాయకులు బలవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ మాట్లాడకపోవటమే దీనంతటికీ కారణమంటూ చెప్పుకొచ్చారు.

కాంగ్రెస్ నాయకులు అభిషేక్ సింఘ్వీ సైతం మోదీ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు.

ఎవర్ని పడితే వారిని అనుమానించి సామూహికంగా దాడి చేసి చంపేయడానికి మోదీ లైసెన్సు ఇచ్చినట్లు కనిపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. భాజపా నాయకులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటూ సాగిస్తోన్న అరాచకాలకు అమాయకులు బలవుతున్నారని అన్నారు.

మోదీ ప్రభుత్వ హయాంలో అధునిక సమాజంలో బతుకుతున్నామా, అడవిలో బతుకుతున్నామా అనే సందేహం భారత ప్రజలకు కలుగుతోందని, ఇది భాజపా రాజకీయ భవిష్యత్తుకు ఏమాత్రం మంచిది కాదని ఆయన హెచ్చరించారు.

# నవాజ్ షరీఫ్‌కు 10ఏళ్ల జైలు శిక్ష

## - ఆయన కుమార్తెకు ఏడేళ్లు - ఖరారు చేసిన పాకిస్థాన్ కోర్టు

ఇస్లామాబాద్: అవినీతి కేసులో పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు నవాజ్ షరీఫ్‌కు 10ఏళ్ల జైలుశిక్ష పడింది. ఈ మేరకు జాతీయ అకౌంటబిలిటీ బ్యూరో(ఎన్ఏబీ) కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. షరీఫ్‌తో పాటు ఆయన కుమార్తె మరియంకు ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు చెప్పింది.

పనామా పత్రాల కుంభకోణం వ్యవహారంలో నవాజ్ షరీఫ్ అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి షరీఫ్, ఆయన కుటుంబ సభ్యులపై నాలుగు అవినీతి కేసులు దాఖలయ్యాయి. ఇందులో ఒకటి అవెన్‌ఫీల్డ్ కేసు. లండన్‌లోని అవెన్‌ఫీల్డ్ హౌస్‌లో షరీఫ్ అక్రమంగా నాలుగు ఫ్లాట్‌లను సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఈ కేసులో ఆయనను దోషిగా తేల్చింది. షరీఫ్‌కు 10ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు నేడు తీర్పు వెల్లడించింది. షరీఫ్ కుమార్తెకు ఏడేళ్లు, అల్లుడు రిటైర్డ్ కెప్టెన్ సఫ్దార్‌కు ఏడాది పాటు జైలుశిక్ష ఖరారు చేసింది. దీంతో పాటు షరీఫ్‌కు 10 మిలియన్ డాలర్లు, మరియంకు 2.6 మిలియన్ డాలర్ల జరిమానా విధించింది.

కాగా.. ఈ తీర్పును వాయిదా వేయాలంటూ షరీఫ్ కోర్టును కోరినప్పటికీ న్యాయస్థానం నిరాకరించింది. షరీఫ్ సతీమణి ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆమె చికిత్స నిమిత్తం షరీఫ్, ఆయన కుటుంబసభ్యులు ప్రస్తుతం లండన్‌లో ఉన్నారు. ఇలాంటి సమయంలో తాను పాకిస్థాన్‌కు రాలేనని, తీర్పును వచ్చేవారానికి వాయిదా వేయాలని షరీఫ్ న్యాయస్థానాన్ని కోరారు. అయితే కోర్టు ఇందుకు తిరస్కరించి.. శుక్రవారమే తీర్పును వెలువర్చింది.

కాగా.. పనామా కుంభకోణం వ్యవహారంలోనే షరీఫ్ ప్రధాని పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణల నేపథ్యంలో షరీఫ్ భవిష్యత్‌లో ఎన్నికల్లో పాల్గొనకుండా ఆయనపై జీవితకాలం అనర్హత వేటు విధిస్తూ పాక్ సుప్రీంకోర్టు గత ఏప్రిల్‌లో తీర్పు వెల్లడించింది. రాజ్యాంగంలోని 62, 63 అధికరణలు పార్లమెంటులోని ప్రతి సభ్యుడూ నిజాయతీ, నిబద్ధతతో మెలగాలని చెబుతున్నాయి.

# సీజేఐకి ప్రత్యేక అధికారాలుంటాయ్

## ధర్మాసనం ప్రత్యేక తీర్పు

దిల్లీ: కేసుల కేటాయింపు, ధర్మాసనాల ఏర్పాటులో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)కి విశేషాధికారాలుంటాయని సర్వోన్నత న్యాయస్థానం మరోసారి నొక్కి చెప్పింది. ఆయనే మాస్టర్ ఆఫ్ ది రోస్టర్ అని, ధర్మాసనాలకు కేసులను కేటాయించే హక్కు ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖ మాజీ మంత్రి శాంతిభూషణ్ వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది.

భారత ప్రధాన న్యాయమూర్తి విశేషాధికారాలను ప్రశ్నిస్తూ శాంతి భూషణ్ గతంలో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ ఏకే సిక్రీ, జస్టిస్ అశోక్ భూషణ్‌లతో కూడిన ధర్మాసనం.. సీజేఐ తన ప్రత్యేక అధికారాలను ఇతర న్యాయమూర్తులతో పంచుకోవాల్సిన అవసరం లేదని తెలిపింది. సీజేఐ సమానులలో ప్రథములు అని, ఆయనకు కేసులను కేటాయించే అధికారం ఉంటుందని వెల్లడించింది. సుప్రీంకోర్టు పాలనా వ్యవహారాలకు ఆయన నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా జస్టిస్ సిక్రీ తీర్పును వెల్లడిస్తూ.. న్యాయవ్యవస్థను తక్కువ చేసే ఇలాంటి చర్యలు న్యాయవ్యవస్థకు పెను ముప్పు అని పేర్కొన్నారు. సీజేఐ.. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయమూర్తి అని, న్యాయవ్యవస్థకు అధికార ప్రతినిధి లాంటివారని అన్నారు.

గతంలో న్యాయవాది అశోక్ పాండే కూడా ఇలాంటి పిటిషన్ దాఖలు చేయగా.. ఆ సందర్భంలోనూ సుప్రీంకోర్టు ఇలాంటి తీర్పే వెల్లడించింది. కేసులను హేతుబద్ధంగా, పారదర్శకంగా కేటాయించేందుకు, ధర్మాసనాల ఏర్పాటుకు మార్గదర్శకాలను రూపొందించాలని న్యాయవాది అశోక్ పాండే గత ఏప్రిల్‌లో పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్ర నేతృత్వంలో న్యాయమూర్తులు జస్టిస్ ఏ.ఎం.ఖాన్‌విల్కర్, జస్టిస్ డి.వై.చంద్రచూడ్‌తో కూడిన ధర్మాసనం కొట్టివేసింది. రాజ్యాంగం.. సీజేఐపై విశ్వాసం ఉంచింది. న్యాయమూర్తిగా సీజేఐ.. సమానుల్లో ప్రథముడు. ఇతర విధులు నిర్వర్తించడంలో ఆయన స్థానం విశిష్టం. భారత ప్రధాన న్యాయమూర్తి.. సంస్థ అధిపతి అని చెబుతూ రాజ్యాంగంలోని 146వ అధికరణం ఆయన స్థానాన్ని నొక్కి వక్కాణిస్తోంది. సంస్థాపరమైన దృక్పథం నుంచి చూస్తే ప్రధాన న్యాయమూర్తి.. సుప్రీంకోర్టు అధిపతి. కేసుల కేటాయింపులో, ధర్మాసనాల ఏర్పాటులో ప్రధాన న్యాయమూర్తికి ప్రత్యేక విశేషాధికారం ఉంది. అని అప్పటి ధర్మాసనం పేర్కొంది. కేసుల కేటాయింపు, ధర్మాసనాల ఏర్పాటుపై అనుసరిస్తున్న విధానాన్ని ప్రశ్నిస్తూ సీనియర్ న్యాయమూర్తులు జస్టిస్ జాస్తి చలమేశ్వర్, జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ మదన్ బి లోకుర్, జస్టిస్ కురియన్ జోసెఫ్‌లు ఈ ఏడాది జనవరిలో మీడియాలో సమావేశం ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే.

# కాంగ్రెస్‌లో హయాంలో ఏం చేశారు?

### జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేశారు

### ప్రాజెక్టులు లేవు.. నీళ్లూ లేవు..

### బీజేపీ, వైసీపీ, జనసేన తోడు దొంగలే

### మంత్రి దేవినేని

అమరావతి: కొన్ని పార్టీలు రాష్ట్రంపై కక్షగట్టి కుట్రలు చేస్తున్నాయన్నారు మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు. విజయవాడలో మాట్లాడిన ఆయన విపక్షాలపై మండిపడ్డారు. మేం కష్టపడి ప్రాజెక్టుల్ని పూర్తి చేస్తుంటే.. కొందరు మాత్రం కేసులు వేసి అడ్డుపడుతున్నారు. కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞాన్ని ధనయజ్ఞం చేశారు.. ప్రాజెక్టులు పూర్తి చేయలేదు.. నీళ్లు ఇవ్వలేదు. కాంగ్రెస్ నేతలే బీజేపీ, వైసీపీ, జనసేన నేతలైపోతున్నారు. కాంగ్రెస్ హయాంలో పదేళ్ల పాటు మంత్రులుగా ఉన్న బొత్స సత్యనారాయణ, కన్నా లక్ష్మీనారాయణ, ధర్మాన ప్రసాదరావులు రాష్ట్రానికి ఏం చేశారు? రాష్ట్రాన్ని విభజించిన వారే ఇప్పుడు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు మంత్రి.

పట్టిసీమపై కాంగ్రెస్, వైసీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. ఆల్మట్టికి ఇప్పటి పూర్తిగా నీళ్లు రాలేదు.. అయినా పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిస్తుంటే వీరంతా కళ్లుకుంటున్నారు. పట్టిసీమను అందరూ అభినందిస్తుంటే జగన్‌కు కనిపించడం లేదా. పోలవరం ప్రాజెక్టు చూడకుండానే గోదావరి జిల్లా దాటిన వ్యక్తి మన ప్రతిపక్ష నేత. రాజ్యసభలో ప్రశ్నలు వేస్తూ పక్క రాష్ట్రాలకు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి సమాచారం కూడా ఇస్తున్నారని మండిపడ్డారు ఉమ.

వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రారు.. ఎంపీలు పార్లమెంట్‌కు వెళ్లరు. రాష్ట్ర ప్రయోజనాలు పట్టని వీరి అవసరం ప్రజలకు లేదు. వైసీపీ, జనసేన బీజేపీతో కలిసి విమర్శలు చేస్తున్నాయి. ఈ మూడు పార్టీలూ తోడు దొంగలే.. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి మాట్లాడారు. వైకుంఠపురం బ్యారేజ్‌కు ఈ నెల్లో టెండర్లను పిలుస్తున్నామన్నారు. 10 టీఎంసీల సామర్థ్యంతో ఈ బ్యారేజ్ నిర్మాణం ఉంటుందన్నారు.

# ధోని కెరీర్‌లో మరో మైలురాయి !

## 500వ మ్యాచ్ ఆడనున్న ధోని



హైదరాబాద్ : టీమిండియా సీనియర్ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోని తన కెరీర్‌లో మరో మైలు రాయి అందుకోనున్నాడు. ఇప్పటికే ఇంగ్లండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో టీ20ల్లో అత్యధిక స్టంప్స్ సాధించిన వికెట్ కీపర్‌గా ధోని గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. అయితే శుక్రవారం ఇంగ్లండ్‌తో జరిగే రెండో టీ20.. ధోనికి 500వ (అన్ని ఫార్మాట్లలో కలిపి) అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం. దీంతో ఈ అరుదైన ఘనత సాధించిన మూడో భారత క్రికెటర్‌గా ఈ జార్ఖండ్ డైనమైట్ చరిత్ర సృష్టించనున్నాడు. ధోని కంటే ముందు భారత్ నుంచి దిగ్గజ క్రికెటర్లు సచిన్ టెండూల్కర్(664), రాహుల్ ద్రవిడ్ (509)లు మాత్రమే ఈ ఘనతను సొంతం చేసుకున్నారు.

ఓవరాల్‌గా ఈ జాబితాలో ధోని 9వ స్థానం దక్కించుకోనున్నాడు. ఈ జాబితాలో సచిన్ అగ్రస్థానంలో ఉండగా.. మహేళ జయవర్ధనే, కుమార సంగక్కర, సనత్ జయసూర్య, రికీ పాంటింగ్, షాహిద్ అఫ్రిదీ, జక్వాస్ కల్లీస్, ద్రవిడ్‌లు ధోని కన్నా ముందున్నారు. ఇక 2014లో టెస్ట్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన ధోని వన్డే, టీ20ల్లో కొనసాగుతున్న విషయం తెలిసిందే. 2004లో బంగ్లాదేశ్‌పై తొలి అంతర్జాతీయ వన్డే ఆడిన ధోని.. శ్రీలంకపై 2005లో టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. 2006లో భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరిగిన తొలి అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌ను సైతం ధోని ఆడిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు మొత్తం 90 టెస్టులు, 318 వన్డేలు,91 టీ20లకు ప్రాతినిధ్యం వహించాడు. 331 మ్యాచ్‌లకు ధోని సారథ్యం వహించగా.. అందులో భారత్ 178 మ్యాచ్‌లు గెలవడం విశేషం. అతని సారథ్యంలో భారత్ 2007 టీ20 వరల్డ్‌కప్, 2011 ప్రపంచకప్, 2013 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలను గెలుచుకోవడంతో పాటు.. 2009లో టెస్టుల్లో నంబర్ వన్ ర్యాంకు సాధించిన విషయం తెలిసిందే.

# ఏపీకి భారీ వర్ష సూచన

విశాఖపట్నం : కోస్తాంధ్ర తీరాన్ని ఆనుకుని బంగాళా ఖాతంపై ఆవరించిన ఉపరి తల ద్రోణి ప్రభావంతో రాగల 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తా యని వాతావరణశాఖ స్పష్టం చేసింది. ప్రత్యేకించి ఉత్తర కోస్తా జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖతో పాటు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అటు రాయలసీమ ప్రాంతంలోనూ చాలా చోట్ల భారీగానే వర్షాలు కురుస్తా యని అధికారులు చెబుతు న్నారు.

రెండు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశమున్నందున అప్రమ త్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది.

# విశాఖ సర్కిల్ పనితీరు భేష్



విశాఖపట్నం : తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ హెచ్‌వై దొర విశాఖపట్నంలోని కార్పొరేట్ కార్యాలయంలో విశాఖ సర్కిల్ పని తీరుపై అసిస్టెంట్ ఇంజనీర్ స్థాయి అధికారుల వరకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేశారు విద్యుత్ వినియోగదారులకు నిరంతర మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయవలసిందిగా ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతారాయాలు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. మీకోసం. మీసేవ ద్వారా వస్తున్న వినియోగ దారుల ఫిర్యాదులను పరిష్కరించ వలసిందిగా సూచించారు. వ్యవసీయ విద్యుత్ కనెక్షన్లు, జలసిరి, కొత్త సోలార్ కనెక్షన్లను ఆగస్టులోగా పూర్తి చేయాలన్నారు. బకాయిలకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వసూళ్లు వేగవంతం చేయాలని కోరారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించని యెడల సరఫరా నిలిపివేయాల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుత మీటర్లను ఐఆర్‌డిఏ మీటర్లతో మార్చవలసిం దేనన్నారు. బిల్లింగ్ పక్కాగా జరగాలని ఏరియర్స్ వసూళ్లు తప్పక చేయలాని ఆదేశించారు. విద్యుత్ స్తంభాలను ఉపయోగించుకుంటున్న కేబుల్ ఆపరేటర్ల వద్ద నుండి రుసుములు తప్పనిసరిగా వసూలు చేయాలన్నారు.

పరిపాలనా విషయంలో పక్కాగా ఈ-ఆఫీసు విధానాన్ని అమలు చేయాలన్నారు.

ఈఓడీబీ ద్వారా వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేలా చూడాలన్నారు. నర్సీపట్నం డివిజన్‌లో లైన్‌లాస్‌లు ఎక్కువగా ఉన్నాయని, వాటిని తగ్గించే విధంగా చర్యలు గైకొనాలని విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు.

పై సమావేశానికి తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ డైరెక్టర్ బి. శేషుకుమార్, ఫైనాన్స్ డైరెక్టర్ టివిఎస్ చంద్రశేఖర్, విశాఖపట్నం సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ టివి సూర్యప్రకాష్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, మరయు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 13న కాంగ్రెస్‌లోకి కిరణ్‌కుమార్‌రెడ్డి ?



హైదరాబాద్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి వచ్చే వారం కాంగ్రెస్‌లో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నెల 13న ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. పార్టీలో చేరేముందు ఆయన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలను కలవనున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం రేపో మాపో ఆయన ఢిల్లీకి వెళ్లనున్నారట. 13న కిరణ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరతారని..ఢిల్లీలో రాహుల్ సమక్షంలో పార్టీ కండువ కప్పుకుంటారని ఏఐసీసీ వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు రాహుల్‌గాంధీ నల్లారికి అపాయింట్‌మెంట్ ఇచ్చినట్లు ఏఐసీసీ వర్గాల సమాచారం.

అయితే కాంగ్రెస్‌లో చేరే విషయమై తాను ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదని కిరణ్‌కుమార్‌రెడ్డి అంటున్నారు. ఇలాంటి వార్తలు తాను టీవీ ఛానళ్లలోనే చూస్తున్నానని చెబుతున్నారు.

# సాగర తీరంలో జనసేన భారీ కవాతు



విశాఖ సిటీ: ఏపీకి ప్రత్యేక హోదా సాధన కోసం జనసేన పార్టీ భారీ నిరసన కార్యక్రమానికి రెడీ అయ్యింది. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు కోసం ఆదివారం విశాఖ సాగర తీరాన జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కవాతు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ సోషల్ మీడియాలో ప్రకటన విడుదల చేసింది. ఈ కవాతుకు వేలాదిగా తరలి రావాలని పిలుపు నిచ్చారు. పెద్ద ఎత్తున తరలివచ్చి కవాతులో పాల్గొనాలని ఆ పార్టీ కోరింది. ఈ కవాతు కాళీమాత గుడి నుంచి వైఎంసీఏ వరకు కొనసాగుతుందని తెలిపింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సముద్ర తీరాన ఈ కవాతు ప్రారంభంకానుందని పార్టీ వెల్లడించింది.

**పదవులు నాకెందుకు?**

జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉత్సాహపూరిత, ఉద్వేగపూరిత ప్రసంగాలతో జనంలోకి వెళ్లేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఏదో ఆశించి తాను రాజకీయాల్లోకి రాలేదని.. ప్రజల కోసమే వచ్చానని స్పష్టం చేస్తున్నారు. 2014 ఎన్నికల్లో టీడీపీ నేతలు తనను సంప్రదించినప్పుడు ఈ విషయాన్నే చెప్పానన్నారు. ఏం కావాలని అడిగితే ... తనకేది వద్దన్నానని.. ప్రజలకు మంచి జరిగితే చాలని చెప్పానన్నారు.

## వై.ఎస్.ఆర్ 69వ జయంతి సందర్భంగా

# పేద విద్యార్థులకు బస్ పాస్‌లు పంపిణీ



విశాఖపట్నం : వై.ఎస్‌ఆ.ర్ 69 జయంతిని పురస్కరించుకుని విశాఖ వై.ఎస్.ఆర్.సి.పి నగర యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా 1000 మంది పేద విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు పంపిణి చేసే కార్యక్రమాన్ని చెప్పట్టారు. అందులో భాగంగా తొలివిడతగా గాజువాక నియోజకవర్గం ఉత్తర నియోజకవర్గాలలో ఉచిత బస్సు పాసులు పంపిణి చేసారు. ఈ సందర్భంగా గాజువాక సమన్వయ కర్త తిప్పల నాగిరెడ్డి ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కే కే రాజు ముఖ్య అతిధులుగా హాజరై కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు.

ఈ సందర్భంగా కొండా రాజీవ్ గాంధీ మాట్లాడుతూ పేద విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా చదువుకోవాలనే వై.ఎస్.ఆర్ కలలు కనే వాళ్ళు అని అందులో నుంచి పుట్టుకొచ్చిందే ఫీజు రేయింబర్సుమెంట్ అని గురుతుచేసారు.

ఈ కార్యక్రమంలో పెంటారావు పైడి రమణ, బాబీ రెడ్డి, శ్రీను రెడ్డి, బంగార్రాజు, గోవింద్, సన్యాసిరాజు, సీతారెడ్డి, తుల్లి చంద్రశేఖర్ యాదవ్, మణికుమార్, బాదంపూడి, వాసు, వెంకటి, దుర్గ, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో అక్టోబర్ నెల శ్రీవారి సేవా టిక్కెట్లు

తిరుమల : అక్టోబరు నెలకు సంబంధించి శ్రీవారి సేవాటిక్కెట్లను తిరుమల తిరుపతి దేవ స్థానం విడుదల చేసింది. అన్ని సేవలకు కలిసి మొత్తం 53,642 టిక్కెట్లను శుక్రవారం ఆన్‌లైన్‌లో అందుబాటు లోకి తెచ్చింది. వీటిలో 9,742 సేవా టిక్కెట్లను ఎలక్ట్రానిక్ లాటరీ విధానం ద్వారా కేటాయిస్తారు. సుప్రభాత సేవకు 7597, తోమాల సేవకు 90, అర్చనకు 90, అష్టదళ పాదపద్మారాధనకు 240, నిజ పాద దర్శనం 1,725 టిక్కెట్లను ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా కేటాయించనున్నట్టు టీటీడీ అధికారులు తెలిపారు. కరెంటు బుకింగ్ కింద వివిధ సేవలకు సంబంధించిన 43,900 టిక్కెట్లను అందుబాటులో ఉంచామని తెలియజేశారు. వీటిలో విశేష పూజ 2,000, కల్యాణోత్సవం 9,975, ఊంజల్ సేవ 3,150, ఆర్జిత బ్రహోత్సవం 5,775, వసంతోత్సవం 11,000, సహస్ర దీపాలంకరణ 12,000 టిక్కెట్లు అందుబాటులోకి ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. ఈ టిక్కెట్లను తక్షణమే బుకింగ్ చేసుకోవచ్చని వివరించారు.

ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా కేటాయించే టిక్కెట్లకు ముందుగా భక్తులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి. లాటరీలో ఎంపికైన భక్తుల మొబైల్‌కు సందేశం పంపుతారు. ఇందుకోసం భక్తులు తమ పేర్లను వచ్చే సోమవారం వరకు నమోదు చేసుకోవచ్చు. జులై 10న లాటరీ ద్వారా టిక్కెట్లు కేటాయిస్తారు. ఈ ఏడాది శ్రీవారికి బ్రహోత్సవాలను రెండు సార్లు నిర్వహించున్నారు. సాలకట్ల బ్రహోత్సవాలు సెప్టెంబరు 13 నుంచి 21 వరకు, నవరాత్రి బ్రహోత్సవాలు అక్టోబరు 10 నుంచి 18 వరకు జరగనున్నాయి. ఆగస్టు 31 నాటికి బ్రహోత్సవాల ఏర్పాట్లను పూర్తిచేస్తామని టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ వెల్లడించారు.

ఈ ఏడాది అధికమాసం కావడంతో స్వామివారికి రెండు బ్రహోత్సవాలను నిర్వహిస్తున్నారు.

# హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు

**ప్రొఫెషనల్ కోర్సులో స్పోర్ట్స్ కోటాను ఎత్తేయాలి**

**హైకోర్టు ఆదేశాలు జారీ**

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో చుక్కెదురైంది. గత నెల 21న ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.7పై కోర్టు స్టే విధించింది. ఏడాది పాటు ప్రొఫెషనల్ కోర్సుల్లో స్పోర్ట్స్ కోటాను పరిగణనలోకి తీసుకోవద్దని కోర్టు ఆదేశించింది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.7 వల్ల స్పోర్ట్స్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని స్పోర్ట్స్ అభ్యర్థులు నిలేరాయ్, కాలేశ్రేయ పిటిషన్ దాఖలు వేశారు.

దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది. ప్రొఫెషనల్ కోర్సులో స్పోర్ట్స్ కోటాను ఎత్తేయాలని పిటిషనర్ తరపు న్యాయవాది రచనారెడ్డి వాదనలు వినిపించారు.

చదవండి.. చదివించండి **విజయభాను**


**LOANS / లోన్స్**
**HAPPY HOMES**
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
**94902 33750**


# జమ్మూకశ్మీర్‌లో మళ్లీ రెచ్చిపోయిన ఉగ్రవాదులు

కశ్మీర్: పోలీసులే లక్ష్యంగా జమ్మూకశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. పోలీస్ కానిస్టేబుల్‌ను అపహరించి అతి కిరాతకంగా చంపారు. జావేద్ అహ్మద్ అనే పోలీస్ కానిస్టేబుల్‌ను గురువారం రాత్రి సోపియా జిల్లా నుంచి అపహరించుకుపోయిన ఉగ్రవాదులు ఆయనను తుపాకులతో కాల్చి దారుణంగా హత్య చేశారు. సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు శైలేంద్ర మిశ్రాకు వ్యక్తిగత భద్రత కోసం నియమించారు. కుల్గాం జిల్లాలోని సెహపుర ప్రాంతంలో రోడ్డు ప్రక్కన ఆయన మృత దేహం లభ్యమైంది. కస్దూరా గ్రామంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో భద్రతా సిబ్బంది ఐదుగురు ఉగ్రవాదులను హతమార్చారు. అందుకు ప్రతికారంగానే ముష్కరులు కానిస్టేబుల్‌ను అపహరించి చంపేసినట్లు సమాచారం.


అత్యున్నత విద్యా ప్రమాణాలే లక్ష్యంగా... అత్యుత్తమ ఫలితాల సాధనలో శిఖరంగా...
**గీతా విద్యాలయ**
(IIT & e-Techno Based) ఇంగ్లీషు మీడియం హైస్కూల్
గారపాటివీధి, అమలాపురం (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన విద్యాసంస్థ)
LKG నుండి 10వ తరగతి వరకు
అడ్మిషన్లు జరుగుచున్నవి
వి. విజయలక్ష్మి ప్రిన్సిపల్
వివరాలకు : 08856 234546, సెల్ : 9491577280









Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com